

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 9 జనవరి 2026 పేజీలు 8

## రెండేళ్లలో వెయ్యికోట్లతో..
# నియోజకవర్గ అభివృద్ధి పనులు



**- రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్ :** ప్రజా ప్రభుత్వ పాలనలో ఈ రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో సుమారు వెయ్యి కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేశామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన వారు తక్కువ చేసి ఎక్కువగా ప్రచారం చేసుకున్నారని కానీ, తాను మాత్రం ప్రచారం చేసుకోవడంలో చాలా వెనుకబడి ఉండాలని చేసిన అభివృద్ధి పనులను కూడా చెప్పుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల పాటు ప్రొఫెసర్ గా, వైద్యునిగా పనిచేసిన తాను తొలిసారిగా గత శాసనసభ ఎన్నికలలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, ఆనాటి నుండి నేటి వరకు రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో విద్య వైద్య సాగు రంగాలకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని తాను ఎమ్మెల్యేగా గెలిచిననాడే నిర్ణయించుకున్నానని దానికనుగుణంగానే ఈ రంగాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం స్థానంలో కొత్త భవనం నిర్మాణం కోసం తొమ్మిది కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో కళాశాలడిపిఆర్‌ను రూపొందించడం జరిగిందని త్వరలోనే పనులను ప్రారంభిస్తామన్నారు. గతంలోనే కళాశాల భవన నిర్మాణం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు కాగా అప్పట్లో పనులు ఎందుకు జరగలేదు అంతుచిక్కడం లేదని, పట్టణం నడిబొడ్డున ఐదు ఎకరాల స్థలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రదేశంలో వేరే నిర్మాణాలు చేపట్టి ఈ కళాశాలను పట్టణానికి దూరంగా తరలించాలనే కుట్రతోనే పనులు జరగకుండాగత పాలకులు ఆపినట్లు ఇంటర్మీడియట్ శాఖ అధికారుల ద్వారా తెలిసిందని, ఇందుకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను తర్వాత చెప్తానని ప్రస్తుతం తాను చేసిన అభివృద్ధి పనులకే పరిమితమవుతున్నట్లు తెలిపారు. గత ఎన్నికల సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకు నాగర్ కర్నూల్ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకున్నా ఇష్టానుసారంగా సిసి రహదారుల పనులను కాంట్రాక్టర్లతో చేయించారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అట్టి కాంట్రాక్టర్లు వచ్చి పనులకు సంబంధించిన డబ్బులను ఇప్పించాలని కోరగా తాను మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో వద్దకు వెళ్లిపరిశీలించగా ఎలాంటి అనుమతులు, మంజూరులు లేకుండానే పనులు చేసినట్లు తెలిసిందని ఇలా 12 కిలోమీటర్ల మేర సిసి రహదారుల పనులు ఉన్నాయని గుర్తించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి మంజూరి తేవడంతో పాటు నిధులను కూడా జారీ చేయించినట్లు తెలిపారు. ఈరెండేళ్ల కాలంలో ఒక నాగర్‌కర్నూల్ పట్టణంలోనే 55 కోట్ల రూపాయలతో సిసి రహదారులు, డ్రైనేజీలు నిర్మించినట్లు తెలిపారు ఈ మూడు రోజుల్లోనే వివిధ అభివృద్ధి పనుల కోసం 33 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ ట్యాంక్ బండి నుండి ఎండబెట్ల మధ్యలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 10 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం బిజినపల్లిలో సంత్ సేవలాల్ భవనం నిర్మాణం కోసం మూడు కోట్లు మంజూరు చేయించగా, జిల్లా కలెక్టర్ ఒక ఎకరా భూమిని కేటాయించారని త్వరలోనే అట్టి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణాన్ని సుందరీ కరణ చేయడంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేసినప్పుడే ఇక్కడికి పారిశ్రామికవేత్తలు

2లో

## అభివృద్ధికి ప్రతీక ముడా లోగో : ఎమ్మెల్యే యెన్నం



**పాలమూరు సూర్య న్యూస్:** నగరం అభివృద్ధికి మూడ లోగో ప్రతీకగా నిలుస్తుందని స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం దేవరకద్ర, పరిగి, జడ్చర్ల ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్‌లతో కలిసి ముడా లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోగో కేవలం ఒక గుర్తు మాత్రమే కాకుండా, ప్రణాళికాబద్ధమైన పట్టణ విస్తరణ, ఆధునిక మౌలిక వసతులు, పారదర్శక పాలన, ప్రజల అవసరాలకు అనుగుణమైన అభివృద్ధి అనే లక్ష్యలను గుర్తు చేస్తుందన్నారు. ముడా ద్వారా మహబూబ్‌నగర్ నగరాన్ని శాశ్వత అభివృద్ధి మార్గంలో నడిపించాలనే ప్రభుత్వ సంకల్పం ఈ ఆవిష్కరణలో ప్రతిఫలించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అధికారుల అండదండలతో మట్టి దందా

**- పట్టపగలే గుట్టను మాయం చేస్తున్న అక్రమార్కులు - చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**



**ధరూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నీలహళ్లి గ్రామ శివారులో అధికారుల అండదండలతో యధేచ్ఛగా సీతారాములు కొలువుతీరిన రామాలయ గుట్టను తవ్వి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటు న్నారు. కళ్లముందే కనుమరుగవుతున్న గుట్టలను కాపాడుకునేందుకు గ్రామస్తులు చేసే ప్రయత్నాలు బెడిసి కొడుతున్నాయి. గ్రామస్తుల విజ్ఞప్తులను పరిశీలించి అడ్డుకోవాల్సిన అధికారులు అక్రమార్కులకు వంతపాడుతుండడం తో అక్రమార్కులు దర్జాగా మట్టిని తరలిస్తు గుట్టలను గుల్ల చేస్తున్నారు.రోజు రోజుకు మాయమవుతున్న రామాలయం గుట్ట అక్రమార్కులు గుట్టను టార్గెట్ గా అక్రమ మట్టి దందా జోరుగా కొనసాగిస్తున్నారు. ధరూర్ మండలం నీలహళ్లి గ్రామ శివారులో ఉన్న రామాలయ గుట్టను తవ్వుతూ తమ దందా యథేచ్ఛగా సాగిస్తూ గ్రామంలోని గుట్టను గత కొద్ది రోజులుగా గుట్టుచప్పుడు కాకుండా భారీ జేసీబీ సహాయంతో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమే గుట్టలను గుల్ల చేస్తున్న మట్టి మాఫియాకు అధికారుల అండదండలు ఉండడంతోనే మట్టి దందా జరుగుతుందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దీంతో సంబంధిత అధికారులతో పాటు పోలీసులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రెవెన్యూ,మైనింగ్ శాఖ మరియు పోలీస్ శాఖ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## స్పీడ్ మీటర్లకు అమ్మ నాన్న ఫోటోలు అతికించండి

**- డ్రైవింగ్ సమయంలో భద్రతా నియమాలు పాటించండి**
**- మంత్రి వాకిటి శ్రీహరి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా స్పీడ్ మీటర్ల పై అమ్మ నాన్న ఫోటోలు పెట్టు కావాలని రాష్ట్ర మత్స్య, క్రీడా యువజన, పశు సంవర్ధక శాఖా మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం లో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో మంత్రి పాల్గొని జనవరి 1 నుండి ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో విద్యార్థులచే మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ మన దేశం లో ప్రతీ సెకండ్ కు ఒక ఆక్సిడెంట్ జరుగుతుందని, భద్రతా నియమాలు పాటిస్తే చాలా వరకు ప్రమాదాల నుండితప్పించుకోగల్గుతామని తెలిపారు. పేరెంట్స్ డ్రైవింగ్ చేసేటప్పుడు పిల్లలను, యువకులు డ్రైవింగ్

మిగతా 2లో

## స్పీడ్ మీటర్లకు అమ్మ నాన్న ఫోటోలు అతికించండి

(మొదటి పేజీ తరువాయి)

చేసేటప్పుడు ఇంట్లో తల్లిదండ్రులను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఆక్సిడెంట్ వల్ల తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్ ను దేశ జట్టు లో ఆడే అవకాశం కోల్పోయానని మంత్రి తన స్వీయ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. మనం భద్రతా నియమాలు పాటించినా ఎదుటి వారు సేఫ్టీ గా రాకపో తే ఇరువురికి ప్రమాదమని తెలిపారు. మనశరీరంలో ప్రతీ అవయవం ముఖ్యమని అందుకే మనం డ్రైవింగ్ చేసే టప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి సేఫ్టీ నియమాలు పాటించాల న్నారు. బైక్‌లు నడిపేట ప్పుడు స్పీడో మీటర్‌లకు అమ్మా, నాన్న అని ఉండే విధంగా స్టికర్లను అంటించాలని రవాణా అధికారులకు సూచించారు. లక్ష స్టికర్లకు తానే స్వయంగా డబ్బులు ఇస్తానని, వాటిని ప్రింట్ చేయించి ప్రతీ బైక్‌కు అంటించాలని అధికారులను ఆదేశించారు. యువకులు బైక్ లపై స్టంట్లు చేయడం మానుకోవా లని హితవు పలికారు. కోట శ్రీనివాసరావు,బాబు మోహ న్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,అజహారుద్దీన్ వంటి ప్రముఖుల కుమారులు కూడా రోడ్డు ఆక్సిడెంట్ లో మృత్యువాత పడ్డారని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది : ఎస్సై మాధవరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త జూలూరు రమేష్ బాబు కుమారుడు జూలూరు రోహిత్ జన్మదినం సందర్భంగా అన్నప్రసాద పంపిణీ ఏర్పాటు చేశారు. ఎస్సై మాట్లాడుతూ సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఎల్లప్పుడు అగ్రస్థానంలో ఉంటుందన్నారు. బస్టాండుకు వచ్చి పోయే ప్రయాణికుల ఆకలి తీర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో మేలు చేస్తుందని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. 350 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి కల్మిచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, మాజీ కోశాధికారి గోవిందు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి దారమోని గణేష్, మేకల శ్రీనివాస్, శివ జగదీశ్వర్, మాచిపెద్దిఅశోక్, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని కల్వకుర్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని సిబిఎం కళాశాలలోని గురుకుల విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు సూచించారు, సీటు బెల్టు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం ప్రమాదకరమని పలు సూచనలు చేశారు, మైనర్లు వాహనాలు నడపడాలని, చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు, ప్రిన్సిపల్ యామిని, ఎస్సై మాధవరెడ్డి, తో కలిసి విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ సిబ్బంది మల్లేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి



**కోడేరు, సూర్యన్యూస్:** కోడేరు మండల కేంద్రానికి చెందిన జమీలు మాతృమూర్తి గురువారం మృతిచెందారు. దీంతో విషయం తెలుసుకున్న కోడేరు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం జమీల్ మాతృమూర్తి అంత్యక్రియల్లో సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## పేరుకే ఆర్డీఎస్ సబ్ డివిజన్

### - అధికారులు లేని కార్యాలయం





**సూర్య ఉండవల్లి న్యూస్:** రాజోలి బండ డైవర్ స్కీమ్ ద్వారా మెయిన్ కాలువ కింద సాగునీళ్ల పాటించేందుకు ఉండవెల్లి సమీపంలోని బూడిదిపాడులో ఆర్డీఎస్ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేశారు. నేడు అక్కడ అధికారులు లేక కార్యాలయము శిథిలావస్థకు చేరి అధికారులేని కార్యాలయంగా మారింది. సబ్ డివిజన్ కార్యాలయము సుమారు ఆరు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న డిప్యూటీ ఆఫీసు పడిపోవడానికి సిద్ధంగా ఉంది. ఇక్కడ నలుగురు ఇంజనీరింగ్లు క్లర్కు పోస్టు సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు 28 మంది లస్కర్లు అటెండర్లు వాచ్మెన్ అంటే సిబ్బంది గతంలో ఉండేవారు. నేడు రైతులకు సాగునీరు పారుతున్న సమస్యను చెప్పుకోవడానికి అధికారులు లేకపోవడంతో దిక్కు తోచన్ పరిస్థితిలో రైతులు ఎవరు చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. రైతులకు సౌకర్యార్థముగా ఉండే ఆర్డిఏ సబ్ డివిజన్ కార్యాలయం ఏ ఒక్క అధికారి ఇక్కడ వచ్చి విధులు నిర్వహించకుండానే ఎక్కడ బాధ్యత నిర్వహణ చేపడుతున్నారు అన్న విషయము ఉన్నత అధికారులకు తెలియాల్సి ఉన్నది. రవి సీజన్ కు సాగునీళ్లు విడుదలపై సంబంధిత అధికారులను కలవడానికి వచ్చిన అధికారులు కనపడడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆర్డీఎస్ అధికారుల నిర్లక్ష్యం పట్టా ఉన్నతాధికారులు. చర్యలు తీసుకొని విధులకు హాజరయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉన్నతాధికారుల పైన ఉన్నది. సావు నీళ్లు విడుదల చేయాలి.. రాబి సీజన్ ఆయకట్టుకు సాగునీలు విడుదల చేయాలని ఉన్నతాధికారులను రైతులు కోరుతున్నారు. మానవ-పాడు ఉండవెల్లి అల్లంపూర్ మండలాల్లోని సుమారు 30000 ఎకరాల సాగు కొనసాగుతున్నట్లు అధికారుల గణాంకాలు బట్టి తెలుస్తుంది. ర బి సీజన్లో వివిధ రకాల పంటలు సాగైనట్లు వాటిని పంటను పండించుకోవడానికి

## రెండేళ్లలో వెయ్యికోట్లతో నియోజకవర్గ అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

కానీ విద్యావేత్తలు కానీ ముందుకు వచ్చి సంస్థలను స్థాపించే అవకాశాలు ఉంటాయనే ఉద్దేశంతోనే నాగర్ కర్నూల్ లో రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్తు తదితర పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు.అబశ్రీశ్రీ గత ప్రభుత్వం చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అసంపూర్తిగా ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా వాటిని పూర్తి చేసేందుకు 25 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.అబశ్రీశ్రీ జిల్లా కేంద్రమైన తర్వాత స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా లేకపోవడంతో పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని కొత్త బస్టాండ్ నిర్మాణం కోసం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరగా తక్షణమే స్పందించి బస్టాండ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారని త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు.అబశ్రీశ్రీ ప్రస్తుత మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఆసుపత్రి లేని విషయాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా 550 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం 230 కోట్లు మంజూరు చేశారని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తయినందున రాబోయే రోజులలో పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని రాబోయే కాలంలో మాతశిశు సంక్షమ కేంద్రంగా మార్చానున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి వానాకాలంలో దుందిబి నది సమీపంలో ఉన్న సిర్సవాడ ,మాదారం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతున్నాయని ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్టయితే దాదాపు 40 గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా 20 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. పది ఎకరాల స్థలంలో తొమ్మిది కోట్లతో త్వరలోనే స్టేడియం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. 250 కోట్లతో తూడుకుర్తిలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పనులను వచ్చే నెలలో ప్రారంభించినట్లు వెల్లడించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డును 9 కోట్లు మంజులయాన్ని ఇందులో సిసి రహదారులకు ఐదున్నర కోట్లు, ఇతర అభివృద్ధి పనులకు మూడున్నర కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్టీవో కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండకుండా దూరంగా ఉండడాన్ని గుర్తించి రవాణా శాఖ మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా అందరికీ అనుగుణంగా ఉండే ప్రదేశంలో కొత్త ఆర్టీవో కార్యాలయాన్ని నిర్మించేందుకు సి ఎస్ ఆర్ నిధుల నుండి ఖర్చు చేసే విధంగా ప్రణాళికను రూపొందించామని అందుకు అవసరమయ్యే రెండు ఎకరాల భూమిని ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ అంగీకరించారని తెలిపారు. జిల్లా కేంద్రమైన నాగర్ కర్నూల్ లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పట్టణ పోలీస్ స్టేషన్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతమున్న ఎస్పీ కార్యాలయం ముందు ఉన్న సెరికల్చర్ భూమిని పోలీస్ శాఖకు ప్రభుత్వం బదిలాయించిందని తెలిపారు. విద్యుత్ పరికరాల స్టోర్స్ నాగర్ కర్నూల్ లోనే ఏర్పాటు చేసేలా మంజూరి తేవడం జరిగిందని వెల్లడించారు. 15 కోట్లతో నియోజకవర్గంలో ఆరు విద్యుత్ సబ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఐదు కోట్లతో నాగర్ కర్నూల్ లో మహిళా శక్తి భవనం నిర్మాణం తుది దశకు వచ్చిందని తెలిపారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ కు బాలభవన్, సాంస్కృతిక భవన్ మంజులయ్యాయని వెల్లడించారు. దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పెద్ద ముద్దునూరులో ఎన్‌ఆర్ఐల సహకారంతో ప్రాథమిక పాఠశాలను, తూడుకుర్తిలో సిఎస్ఆర్ నిధులతో ప్రాథమిక పాఠశాలను ఆధునిక సౌకర్యాలతో నిర్మించినట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న నాన్ వెజ్ యార్డును ప్రజలకు ఉపయోగపడేలా టౌన్ హాల్గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అమృత్ పథకం ద్వారా ట్యాంకుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. తెలకపల్లి నాగర్ కర్నూల్ తాడూరులలో ఉన్న తాసిల్దార్ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నందున వాటి స్థానంలో కొత్తవి నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ లో సబ్ రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. తాడూరులో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. తెలకపల్లి కి డిగ్రీ కళాశాల మంజూర అయిందని ప్రస్తుతం అక్కడ ఉన్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలను, భవనము తో పాటు కళాశాల స్థలాన్ని ప్రభుత్వానికి ఇచ్చేందుకు ముందుకు వచ్చారని వాటిని స్వాధీనం చేసుకునేలా ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు. 13 కోట్ల 70 లక్షలతో నియోజకవర్గంలోని ఎస్సీ కాలనీలో అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్‌లో ఆరు బస్తీదవాఖానాలు ప్రారంభించేలా ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని, ఇప్పటికే నియోజకవర్గంలో ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షమ కార్యక్రమాలను కూడా ముమ్మరంగా చేపడుతున్నామని, నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు, నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూము ఇళ్లను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షమ పథకాలను నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ అందేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇవే కాక కూచుకుళ్ళ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు గ్రీన్ బోర్డు పంపిణీ, దివ్యాంగులకు త్రీ వీలర్ సైకిల్లు ఇచ్చినట్టు తెలిపారు. ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 8 ,9 ,10 ,తరగతిలో విద్యార్థులకు షూస్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని త్వరలోనే వాటిని అందిస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమణారావు, మాజీ కౌన్సిలర్లు నిజామొద్దీన్, కావలి శ్రీను, కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

**IN THE COURT OF THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT MAHABUBNAGAR**

IA No114 of 2025
in
CC No 52 of 2025

Between:
Kumbarthi Bala Kishan
...Petitioner/Complainant
AND
ADAMS e Bikes C/o VN E-MOTORS and 2 others
...Respondents/Opposite Parties

To,

1. ADAMS e Bikes C/o VN E-MOTORS, OPP: DCCB BANK, Achampet Village and Mandal, Nagarkurnool-Dist. Telangana, Bharath-509 374., Rep. by its Branch Manager.
2. Bikewo Green Tech Pvt Limited, Plot No. 502B, Amara Jyothi, Road No. 31, Jubliee Hills, Hyderabad, Telangana, Bharath-500 033., Rep.by its Manager.
3. BAGGAS EV PRIVATE LIMITED (Authorized Dealer for Electric Vehicles), The EV MALL, 8-2-172, Metro Piller No B-950, St Marrys Road, Secundrabad, Hyderabad- Telangana State, Bharath -509 003., Rep. by its Manager.

Whereas the Complainant filed a claim against you for non rectification of defects. On 18.08.2023 purchased ADAMS e Make: EVTRIC-RISE-BIKE; Model: EVTRIC-RISE-BIKE- RISE; Chassis No/Frame No: MD9EVR-SPE22693111; Engine No/Motor No: MTWKCMSA0036; Charger No: 2G60A0120202166; Battery Make & No: MTWKCMSA0036; Battery Type: Lithium ion Battery for an Amount of Rs 1,44,200/-(Rupees One Lakhs Forty Four Thousands and Two Hundred only) from opposite party No.1 who is the sub dealer of opposite party No.3 & the opposite party No.2 is the authorized dealer of electric vehicles and opposite party No.4 is the manufacturer of the EVTRIC-Adams bikes for personal use and other allegations. When the above case is coming up for your appearance in the above said case. The said case is posted for your appearance on 22.01.2026. Take notice that you may appear in this court in person or by a pleader on said date i.e on 22.01.2026 at 10:30am. Take notice that in default of your appearance case will be heard and determined in your absence.

(By Order of the Honorable District Consumer Disputes Redressal Commission, District. Old Collector office Complex, Mahabubnagar, Telangana State.)

Sd/ **K. NAGESH KUMAR** ADVOCATE
MAHABUBNAGAR. **CELL: 9849185897**

# కంసానిపల్లిలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలోని కంసానిపల్లి గ్రామంలో గురువారం తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి ఆధ్వర్యంలో, పశుసంవర్ధక శాఖ అధికారులు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ చిమర్ల లలితా, ఉపసర్పంచ్ పోలె జితేందర్, గ్రామ పంచాయత్ కార్యదర్శి సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరం సందర్భంగా మొత్తం 151 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులపై ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ శిబిరంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో జె.వి.ఓ శ్రీను, గోపాల మిత్ర సూపర్వైజర్ మురళీధర్ రెడ్డి, గోపాల మిత్రులు కొట్టే తిరుపతయ్య, శ్రీను, ఓఎస్ హబీబ్ పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో కందుల కొనుగోలు కేంద్రం



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో కందులు పండించిన రైతులకు మండల కేంద్రమైన కోయిలకొండలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కోయిలకొండ ఐకెపి కార్యాలయం దగ్గర కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే రైతులు కందులు తేమ శాతం లేకుండా తీసుకురావాలని తెలియజేశారు. ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా కందులకు క్వింటాలుకు8000 రూపాయలు మద్దతు ధర కల్పించిందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని మండలంలో కందులు పండించిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ తిరుపతి గౌడ్, వార్డ్ మెంబర్లు రామస్వామి, భాగ్యలక్ష్మ బాలు గౌడ్, మైబు ,ఐకెపి ఏపీఎం వనజ, ఐకెపి అకౌంటెంట్ కవిత,సీసీలు మల్లేష్, కేశవులు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనా పరీక్షలపై విద్యార్థులకు అవగాహన



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని బుద్ధారం గండి దగ్గర ఉన్న గురుకుల పాఠశాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద నేల ఆరోగ్యం సారవంతం అనే అంశంపై మట్టి నమూనా పరీక్షలపై గురువారం ఏవో కర్ణ శ్రీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయ భూముల్లో మట్టి నమూనాలు తీసి పరీక్షలు ఎలా చేయాలనే అంశంపై విద్యార్థులకు వివరించడం జరిగింది క్షేత్రస్థాయిలో మట్టి నమూనాలను సేకరించే విధానంపై సలహాలు సూచనలు చేశారు ఈ పరీక్షల ద్వారా రైతులు తమ పొలంలో సూక్ష్మ స్థూల పోషకాలు ఉదజని సూచిక ఏ విధంగా ఉంటాయో తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు ప్రధానంగా ఎకరా భూమిలో 8 నుంచి పది చోట్ల మట్టిని తీసుకొని 500 గ్రాముల మట్టితో పరీక్షను చేయవచ్చని తెలిపారు ప్రతి రైతు తమ భూమిలో సేకరించిన మట్టి నమూనాలపై రైతుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

# సర్పంచ్ లక్ష్మణ్ రావు కృషితో గంట్రావుపల్లికి ఆర్టీసీ బస్సు

**- గ్రామ అభివృద్ధికి ఇది చారిత్రాత్మక రోజు : సర్పంచ్ లక్ష్మణ్ రావు**

**- గ్రామానికి ఆర్టీసీ బస్సు గ్రామస్తుల హర్షం**



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** గంట్రావుపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించబడటం తనకు, గ్రామ ప్రజలకు అపారమైన ఆనందాన్ని కలిగించిందని సర్పంచ్ లక్ష్మణ్ రావు గారు అన్నారు. నూతన బస్సు సర్వీసు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చాలా ఏళ్లుగా మా గ్రామ ప్రజలు బస్సు సౌకర్యం కోసం ఎదురుచూశారు. నేడు ఆ కల సాకారమైంది. గంట్రావుపల్లి గ్రామ అభివృద్ధిలో ఒక చారిత్రాత్మక రోజు అని పేర్కొన్నారు. గ్రామానికి రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల ఇప్పటివరకు విద్యార్థులు చదువుకు, రైతులు మార్కెట్లకు, వృద్ధులు ఆసుపత్రులకు వెళ్లేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. గురువారం ప్రారంభించిన ఆర్టీసీ బస్సు సర్వీసుతో విద్యార్థుల భవిష్యత్తుకు దారి తెరుచుకుంది. రైతులకు తమ పంటలను సులభంగా తరలించే అవకాశం లభించింది. వృద్ధులు, మహిళలు ఇకపై ప్రయాణంలో ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదు అని తెలిపారు. ఈ బస్సు సర్వీసు సాధ్యపడటానికి సహకరించిన ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో సహకరించిన ఉప సర్పంచ్ బోల్గం నాగయ్య , వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం అందరం ఐక్యంగా పనిచేస్తే ఇంకా ఎన్నో సౌకర్యాలు గంట్రావుపల్లికి తీసుకురాగలుగుతాం అని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలోకి నూతనంగా వచ్చిన బస్సుకు గ్రామస్థులు కొబ్బరికాయలు కొట్టి, పూలమాలలతో ఘన స్వాగతం పలికిన దృశ్యం పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామ ప్రజల ముఖాల్లో ఆనందం వెల్లివిరియడంతో కార్యక్రమం జనారంజకంగా సాగింది.

# పగడ్బందీగా ఎన్నికల జాబితా తయారు చేయాలి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ యాదయ్య**



**ఆత్మకూరు /సూర్య న్యూస్ :** మునిసిపాలిటీని పట్టణ స్థానిక సంస్థలకు జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి గురువారం సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా, బృందం ఈ క్రింది అంశాల యొక్క వివరణాత్మక ధృవీకరణను చేపట్టింది, ఓటరు జాబితా ధృవీకరణ , ఖచ్చితత్వం మరియు పరిపూర్ణతను నిర్ధారించడానికి ఆత్మకూరు మునిసిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు నవీకరించబడిన ఓటర్ల జాబితాలను బృందం సమీక్షించింది. అవసరమైన చోట సత్వర సవరణ కోసం సంబంధిత వార్డు అధికారులు మరియు సిబ్బందికి అవసరమైన ఆదేశాలకు సంబంధించి పరిశీలనలు చేయబడ్డాయి. పగడ్బందీగా ఓటర్ జాబితా తయారు చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లు మున్సిపల్ పరిధిలోని గుర్తించబడిన పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయడం ద్వారా ప్రాప్యత, భద్రత మరియు లైటింగ్, నీరు, పారిశుధ్యం మరియు సీటింగ్ ఏర్పాట్లు వంటి ప్రాథమిక సౌకర్యాల పరంగా అనుకూలతను అంచనా వేయడం జరిగింది. పోలింగ్ సజావుగా జరిగేలా కొన్ని ప్రదేశాలలో స్వల్ప మెరుగుదలలు సూచించబడ్డాయి. స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ హాల్: స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ హాల్ కోసం నియమించబడిన ప్రదేశాలను కూడా తనిఖీ చేశారు. బ్యాలెట్ బాక్స్‌లు మరియు ఇతర సామగ్రిని నిల్వ చేయడానికి మౌలిక సదుపాయాలు మరియు భద్రతా ఏర్పాట్లను అడిషనల్ కలెక్టర్ ధృవీకరించారు. భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి మరియు సీసీటీవీ మరియు తగినంత లైటింగ్‌ను ఏర్పాటు చేయడానికి సూచనలు జారీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్ కుమార్ వార్డు అధికారులు బిఎల్వోలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లాను అమలు చేయాలి

**- టిఆర్పి పార్టీ డిమాండ్‌తో వినతి పత్రం అందజేత**

**- వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్**



**మదనాపురం సూర్య:** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లానును తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధి కార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ కోరారు. ఈ మేరకు వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో టిఆర్పి పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు,రాష్ట్ర యూత్‌అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ సూచనల మేరకు తహసీల్దార్ జెకె మోహన్ కు బుధవారంనాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సామాజికం, ఆర్థిక, విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు, చట్టపరమైన రక్షణ అత్యంత అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటి వరకు బీసీల కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా మిగులు చూపడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రతి బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని, ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 50 శాతం పైగా నిధులు కేటాయించాలన్నారు. అలాగే బీసీల కోసం కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు "బీసీ సబ్ ప్లానుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. విద్యా రంగంలో ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని, విదేశీ విద్యానిధి పథకాన్ని మరింత సరళతరం చేయాలని సూచించారు. నిరుద్యోగ బీసీ యువతకు, సంప్రదాయ కుల వృత్తులపై ఆధారపడిన వారికి ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణనలో బీసీలకు సంబంధించిన నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని కోరారు. కేవలం నినాదాలతో కాకుండా, నిధులతో కూడిన చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ద్వారానే బీసీలకు నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా జనరల్ సెక్రెటరీ యూ.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి శవ భద్ర పేటిక అందజేత



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు మాజీ ఎంపీపీ బరిగేల సుదర్శన్ తన తండ్రి జ్ఞాపకార్థంగా శవాన్ని భద్రపరిచే ఫ్రీజర్ ను మాజీ జెడ్పిటిసి హైమావతి బాల్‌రెడ్డితో కలిసి గురువారం మిడ్జిల్ గ్రామపంచాయతీకి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు డెడ్ బాడీ ఫ్రీజర్ ను అందించానని, ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని అవేవీ ఆలోచించకుండా ఇక ముందు కూడా గ్రామస్తులకు మరిన్ని సేవలు చేయడానికి తనవంతుగా సహకారం చేస్తానన్నారు. అలాగే మృతదేహాన్ని తీసుకెళ్లే వైకుంఠ రథన్ని కూడా గ్రామానికి అందించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, శ్రీశైలం, శ్రీలత, మంజుల, నాయకులు మల్లయ్య, రాధారెడ్డి, గంజి కృష్ణ, భాస్కరాచారి, జంగయ్య, దానయ్య మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్లపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం: సర్పంచ్ మోకురాల మోహన్ గౌడ్

**- కొత్త కాలనీలో విద్యుత్ స్తంభాలు, వీధిలైట్ల ఏర్పాటుకు సర్వే**

**- కాలనీలో, ప్లాట్లలో కంప చెట్లు తొలగింపు**



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలం మామిళ్లపల్లి గ్రామంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ గ్రామ సర్పంచి మోకరాల మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని కొత్త కాలనీలో విద్యుత్ స్తంభాలు మరియు వీధిలైట్లు ఏర్పాటు చేయుటకు అవసరమైన ప్రాంతాలను గుర్తించేందుకు గ్రామస్తులతో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల వెంబడి మరియు కొత్త ప్లాట్లలో పేరుకుపోయిన చెత్త, కంప చెట్లు, పొదలను పూర్తిగా తొలగించి శుభ్రత కార్యక్రమం చేపట్టారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఈ సందర్భంగా సర్పంచి తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ చర్యల పట్ల గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ సర్పంచి చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మోకరాల మోహన్ గౌడ్, ఉపసర్పంచి పానం సైదులు, శ్రీ లక్ష్మనరసింహ దేవస్థానం కమిటీ డైరెక్టర్ చలమల గణేష్ గౌడ్, వార్డు సభ్యులు కడారి బాలనాగయ్య, సాయిని అలివేల పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, చిన్నపిల్లలకు బాల్ అమృతం గుడ్లు పంపిణీ

**- సర్పంచ్ మోకరాల మోహన్ గౌడ్**



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** మామిళ్లపల్లి గ్రామంలో గర్భిణీ స్త్రీలు మరియు చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న బాల్ అమృతం, గుడ్లను గ్రామ సర్పంచ్ మోకరాల మోహన్ గౌడ్, ఉపసర్పంచ్ పానం సైదులుకలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోకరాల మోహన్ గౌడ్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు మరియు చిన్నపిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా ఆరోగ్యవంతులుగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథ కాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. అందువల్ల అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న బాల్ అమృతం గుడ్లను తప్పనిసరిగా వినియోగించుకుని పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఇటీవల ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను అంగన్వాడీ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంగన్వాడీ సిబ్బంది, గ్రామ మహిళలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలి

**- చెన్నంపల్లి సర్పంచ్ లలిత చిరంజీవి**



**లింగాల సూర్య న్యూస్:** స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలు ఆర్థిక స్వలాంబన సాధించి స్వశక్తితో ఎదగాలని జీలుగుపల్లి సర్పంచ్ లలిత చిరంజీవి అన్నారు. గురువారం చెన్నంపల్లి లో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిందనారు. మహిళలను చైతన్యపరిచి వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు పాటుపాడాలని అన్నారు. పొదుపు సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. పొదుపు చేసుకొని తమ జీవితాన్ని సుఖమయం చేసుకోవాల్లన్నారు. గ్రామసంఘాలు తరచుగా సమావేశమై సంఘాల నిర్మాణం, వాటి పరిస్థితులు, ఉపాధి, పొదుపు పథకాలపై చర్చించు కోవాలని సూచించారు. మహిళలు ఆర్థిక సాధికారికత సాధించేందుకు గ్రామ సంఘాలు బలపడాలన్నారు. స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. అంతకుముందు సర్పంచి లలిత చిరంజీవి, ఉపసర్పంచ్ శ్యామలమ్మ లను గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి లతో పాటు సిసి చందులాల్, వివోఏ జ్యోతి, మహిళా సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణి





**రేవల్లి సూర్య న్యూస్ :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్‌లోడే రఘు యాదవ్ నాగపూర్ గ్రామంలోని యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల, జెడ్‌పిఎచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల, రేవల్లి మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాల లలో చదివే సుమారు 400 మంది విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణి చేయడం జరిగింది. రఘు యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్నారని, అయన పై అభిమానం తో పుట్టినరోజు సందర్భంగా తాన స్వంత ఖర్చులతో ప్రభుత్వ పాఠశాలలో చదువే విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణి చేస్తున్నట్టు చెప్పారు. అలాగే విద్యార్థులు కూడా మంచిగా చదివి మంచి మార్కులతో ఉత్తిర్నులు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాడల పర్వతాలు, గ్రామ సర్పంచ్ లోడే అంజలమ్మ శ్రీశైలం, మాజీ కొ-అప్షన్ సుల్తాన్ అలీ, గ్రామ కాంగ్రెస్ నాయకులు,మరికంటి వేణు గోపాల్, లోడే శ్రీశైలం, దొడ్డి చెన్నకేశవ్, యాలల చందు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తమకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు పంపిణి చేసినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, రఘు యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## గద్వాల్ జిల్లాలో జోలి శాఖ ఏడి గోవిందయ్య అరాచకాలు అంతా ఇంత కాదు బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ రెడ్డి



**రాజోలి సూర్య న్యూస్:** చేనేత కార్మికుల పాలిట శాపంగా మారిన ఎడి గోవిందయ్య గద్వాల జిల్లా అనగానే చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపుఉంది. అలాంటి జిల్లాలో చేనేత ఏడి గోవిందయ్య చేనేత కార్మికుల రక్తం తాగుతూ వారికష్టాన్ని దోచుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులను అభివృద్ధిపరిచే దిశగా అనేక పథకాలను ప్రవేశపెట్టిన లబ్ధి పొందాల్సిన వారు పైకం చెల్లించనిదే లబ్ధి పొందే పరిస్థితులు నేడు లేవు. కొత్త జియో ట్యాగులు నమోదు చేయాలన్న మన ఏడి గోవిందయ్య కి 3000 పైకం చెల్లించాల్సిందే నేత కార్మికుడు చనిపోతే ఆ కుటుంబానికి భరోసాని ఇవ్వాలని సంకల్పంతో చేనేత భీమా పథకాన్ని ప్రవేశపెడితే చనిపోయిన వారిపై కూడా ఐదు లక్షల బీమా రావాలంటే 50,000పైకం తప్పదు... కుటుంబ సభ్యులకు ప్రభుత్వము అందించే సహకారాన్ని కూడా లంచం మాత్రం తప్పడం లేదు. త్రిప్ట్ పండు ద్వారా చేనేత కార్మికుల గ్రూపుగా ఏర్పడి ఆర్ది కట్టుకుని కుటుంబ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచుకోవడమే లక్ష్యంగా చేనేత కార్మికుడు కట్టిన నగదు కంటే రెండింతలు పెంచుతూ అందించే పథకం పేరుతో చేనేత కార్మికులకు పథకాన్ని అమలు చేస్తే ఆ వచ్చిన ఆర్దినగదు చెక్కు అందాలంటే కూడా 5000 రూపాయల నగదు తో చెయ్ తడపాల్సిందే. చేనేత కార్మికులకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న జిల్లా కేంద్రంలో ఉన్న చేనేత మరియు జౌళి శాఖ కేంద్రానికి వెళితే ఏడి గోవిందయ్య నే సంప్రదించాలంటే టేబుల్ కింద చేయి పెడుతూ చేతికి ఎంత వస్తే అంత ఇవ్వాల్సిందే అనే రూల్ తప్పనిసరి.

## శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీని దర్శించుకున్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి



**జోగులాంబ గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ పక్కన జరుగుతున్న 88వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆయత చండీ అతిరుద్ర యాగం ఉ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి స్వామి వారిని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బండ్ల సాయి సాకేత్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత పవిత్ర ప్రదేశాల్లో ఒకటైన మన నడిగడ్డ యొక్క పవిత్రను దృష్టిలో పెట్టుకొని శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ తమ ప్రపంచ శాంతి, మానవావలి అభ్యున్నతి కోసం మరియు ఈ ప్రాంత ప్రజల సౌభాగ్యం కోసం శ్రీ కృష్ణ పరమాత్మ ఆదేశానుసారం నడిగడ్డ లోని గద్వాల ప్రాంతంలో ఈ మహా యాగాన్ని తలపెట్టడం మన ప్రాంతం చేసుకున్న అదృష్టం. అని ఈ యాగ మహత్యం వల్ల ఈ ప్రాంతం సస్యశ్యామలమై మన ప్రాంత ప్రజలు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ జరుగుతున్న మహా యజ్ఞంలో భాగస్వాములవడం మన అదృష్టంగా భావించి అన్ని గ్రామాలు,వాడలు నుంచి పెద్ద ఎత్తున ఇటువంటి బృహత్ కరమైన కార్యక్రమంలో మీరందరూ మీ గ్రామ ప్రజలతో పాల్గొని విజయవంతం చేసి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. స్వామిజీని దర్శించుకున్న వారిలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సుభాన్, బండ్ల రాజశేఖర్ రెడ్డి, కృష్ణ కుమార్ రెడ్డి, మోహన్ రెడ్డి,కోటిరెడ్డి,వంట భాస్కర్, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు ఎదగాలి

**- సర్పంచులు కొమ్ము శేఖర్. జిల్లెల్ల శ్రీదేవి**

**-1,80700 చేప పిల్లల చెరువులలో విడుదల**





**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని తెలకపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొమ్ము శేఖర్, దాసు పల్లి సర్పంచ్ జిల్లెల్ల శ్రీదేవి, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు లు అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 1,80,700 చేప పిల్లలను గురువారం మండలంలోని తెలకపల్లి పెద్ద చెరువు, దాస్ పల్లిలోని చెరువులలో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలకపల్లి పెద్ద చెరువులో 97,000 చేప పిల్లలను, దాస్ పల్లి చెరువులో 83,700 చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, నాగర్ కర్నూల్ జిల్లా డీ ఎఫ్ సి ఎస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు, జిల్లా డీఎఫ్ సి ఎస్ డైరెక్టర్ తెలకపల్లి మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు బొమ్మసాని సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు భాస్కర్ ,నజీర్, ఫిషరీస్ ఫీల్డ్ మెన్ రాహుల్, మత్స్య పారిశ్రామిక సంఘం డైరెక్టర్లు శివ, శ్రీను, జంగం సత్యనారాయణ, రమేష్, ఆంజనేయులు, కళ్యాణ్, తిరుపతయ్య ,శివ తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్య లేకుండా చూడాలి

### - గ్రామ సర్పంచ్ సంధ్య రాణి నరేష్ గౌడ్



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలో ఉన్న జమాల్పూర్ గ్రామపంచాయతీలోని ప్రతి వీధిలో లో వోల్టేజ్ సమస్య లేకుండా చూడాలని సర్పంచ్ సంధ్యా రాణినరేష్‌గౌడ్ గురువారం జమాల్పూర్ గ్రామపంచాయతీలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ ఏఈ సత్యం గ్రామంలోని విద్యుత్ సమస్యలపై గ్రామంలో పర్యటించి పలు సమస్యలు అదేవిధంగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ల సమస్య చర్చించి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు . కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ రమేష్ నాయక్, యాదయ్య గౌడ్, రోకండ్ల బాలయ్య, శ్రీనివాసులు గౌడ్, గొడుగు వెంకటయ్య ,రోకన్ల కృష్ణయ్య పాలు.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసిన ఎంపీడీవో లక్ష్మీ నర్సింలు



**చిన్నచింతకుంట సూర్య న్యూస్** మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే జిఎంఆర్ స్వగృహంలో గురువారం చిన్న చింతకుంట మండల ఎంపిడిఓ లక్ష్మి నర్సింలు కలిసి పుష్పగుచ్ఛంను అందజేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న, జరపబోతున్న అభివృద్ధి పనుల విషయంలో చర్చించడానికి ఎమ్మెల్యే జిఎంఆర్ కలవడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఎంపీడీవోతో పాటు దమగ్నాపూర్ పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యవర్గానికి ఘన సన్మానం



**పాలమూరు సూర్య న్యూస్:** నూతనంగా ఎన్నికైన మహబూబ్నగర్ షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యవర్గాన్ని రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం నగరంలోని క్యాప్సు కన్స్యూమర్ సొసైటీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారు. మహబూబ్నగర్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా న్యాయవాది ఆక్యపోగు అడమ్స్, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ వల్లభదాస్ విజయ మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పిఈటి భూపని పుష్ప, సంయుక్త కార్యదర్శిగా న్యాయవాది ఏ.రమేష్, కోశాధికారిగా పిఈటిజే. రవి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌గా కొండ బస్వరాజ్,కావలి వెంకటేష్, ఎం. శ్రీహరిలను ఘనంగా సన్మానించి, ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా నూతన అధ్యక్షుడు ఆక్యపోగు ఆడమ్స్ మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాలోనీ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడానిముత్యాలను వెలికి తీసి,క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు పంపి క్రీడాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పెద్దయ్యపల్లి సర్పంచ్ గాయత్రి లక్ష్మయ్య

### - గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విన్నపం





**బాలానగర్ సూర్య :** మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ గాయత్రి లక్ష్మయ్య బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేంద్ర బోయితో పాటు జిల్లా పంచాయతీ అధికారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాయత్రి లక్ష్మయ్య మా గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయినీ కోరడం జరిగిందనీ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి! గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని? తెలిపినట్లు సర్పంచ్ గాయత్రి లక్ష్మయ్య ఓ ప్రకటనలు తెలిపారు.

# తోడు దొంగలతో పాలమూరు సర్వనాశనం

- నాడు కేసిఆర్.. నేడు రేవంత్ కమిషన్ల కక్కుర్తి
- నీటి వాటాలో బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ అన్యాయం చేశాయి
- సాగు నీటి సాధన కోసం బిజెపి మరో ఉద్యమం
- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు తోడు దొంగలతో ఉమ్మడి పాలమూరు జిల్లా సర్వనాశనం అయిందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం నారాయణపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,జిల్లా కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు,పట్టణ బిజెపి అధ్యక్షుడు పి.వినోద్ కుమార్ తో కలిసి మాట్లాడుతు కమిషన్ల కోసం తప్పిస్తే వారికి పాలమూరు జిల్లా ప్రజల కష్టాలు పట్టవని విమర్శించారు. నారాయణపేట సరిహద్దు తంగిడి నుంచి కృష్ణానది పాలమూరు జిల్లాలో 3వందల కిలోమీటర్ల దూరం తర్లిపోతుంటే మన నీటిని మనం వాడుకొని దుస్థితి కల్పించారని అన్నారు.ఉమ్మడి రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ 811 టిఎంసిల వాట ఇచ్చిందన్నారు.నీళ్ళు,నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణలో 2015లో తొలి అపెక్స్ కౌన్సిల్స్ సమావేశంలో తెలంగాణ కు సింహభాగం వాటా కొరాల్సింది పోయి నాటి సి ఎం కే సి ఆర్ 299 టి ఎం సి లకే సంతకం చేసి పాలమూరు జిల్లా కు తీరని అన్యాయం చేశారని అన్నారు. అంతే కాకుండా పాలమూరుబి రంగారెడ్డి పై బి ఆర్ ఎస్,కాంగ్రెస్ కు రెండింటికీ చిత్త శుద్ధి లేదని పేర్కొన్నారు. తెలంగాణకు 60 ఏళ్లుగా కాంగ్రెస్ తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు.2014 కన్నా ముందు ఎస్ఎల్‌బి సి,కల్వకుర్తి,నెట్టెంపాడు, డిండి,కోయిల్ సాగర్ ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు మాత్రమే ఇచ్చి నీటి కేటాయింపులు చేయకుండా కాంగ్రెస్ పచ్చి మోసం చేసిందనీ విమర్శించారు.బి ఆర్ ఎస్ అధికారంలోకి వచ్చాక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ను డి పి ఆర్ లేకుండా మొదలు పెట్టీ 30 వేల కోట్ల నిధులు ఖర్చు పెట్టి పంపిణీ కాల్వలు లేకుండా కమిషన్లు మెక్కి పాలమూరు ను ఎడారి చేశారని అన్నారు.నాడు జూరాల బ్యాక్ వాటర్ వరద జలాలతో ప్రాజెక్టు చేపడతామని అంటే ఇప్పటి సి ఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కై వ్యతిరేకించి నేడు తాను పాలమూరు ప్రాజెక్ట్ ను జూరాల నుంచి చేపడతానని చెప్పడంలో మతలబేమని ప్రశ్నించారు. నాడు కే సి ఆర్ అనుమతులు లేకుండా పనులు ప్రారంభించి గుంటలు తవ్వి కోట్లు కమిషన్లు నొక్కారని నేడు అదేతరహా లో రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు తప్పా చిత్తశుద్ధి లేదని అన్నారు.జిల్లాలో బిజెపి సాగునీటి సాధన కోసం మరో ఉద్యమం చేపడుతుందని తోడు దొంగలకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు.

**విబిజి రాంజి పై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విబీ జి రాం జీ పతాకంపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తున్నదని ప్రజలు నమ్మొద్దని జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ ప్రజలను కోరారు.ఇదివరకు ఉన్న ఉపాధి హామీ పథకం కు ఎలాంటి చట్టబద్దత లేదని ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోడీ పథకానికి చట్ట బద్దత తీసుకు రావడమే కాకుండా పనిదినాలు వంద నుంచి125 రోజులకు పెంచడం జరిగిందన్నారు. కూలీ డబ్బులు ఇప్పుడు ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తారని అన్నారు.అలాగే సోషల్ ఆడిట్ గ్రామ పంచాయతీలకు అప్పగించింది అని తెలిపారు.ఇంత సులువైన పథకం రూపొందిస్తే కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తున్నదని ప్రజలు నమ్మొద్దని తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## ఉత్తనూర్ పాఠశాలలో బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమం : ఎస్బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన



**ఐజ సూర్య న్యూస్ :** ఎస్బీఐ సంజీవని ఫౌండేషన్ మరియు భవిష్య భారత్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ఉత్తనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రక్త గ్రూపుల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'వన్ డ్రాప్ వన్ ఐడెంటిటీ' (ఒక్క చుక్క రక్తం–ఒక గుర్తింపు) అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ హిందూమైత్రి మరియు వారి బృందం విద్యార్థులకు రక్త గ్రూపుల రకాలు మరియు వాటి ఆవశ్యకత గురించి క్షణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపును తెలుసుకోవడం అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షంచడానికి ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి, వారి బ్లడ్ గ్రూపులను నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ ఫౌండేషన్ కోఆర్డినేటర్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా విద్యార్థుల ఆరోగ్య స్పృహ కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య బృందం సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టెట్ మినహాయింపు కోరుతూ నిరసనలు - టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్



**పాలమూరు సూర్య న్యూస్ :** చెట్టు నుండి మినహాయింపు కోరుతూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసనలు, రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాల సమర్పణ చేపట్టనున్నట్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే రవికుమార్, కార్యదర్శి ఎన్ వెంకటేష్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆయా సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. సీనియర్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుండి మినహాయించాలని, ప్రభుత్వ విద్యకు నష్టం కలిగించే జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) ని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేత, విలీనాలను ఆపాలని, ఎన్పిఎస్, సిపిఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రాథమిక ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించాలని తదితర డిమాండ్లతో అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (ఎఐ జాక్టో) పిలుపు మేరకు శుక్రవారం రోజు అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు నరసింహులు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, వెంకటేష్ (ఎస్ టి యు), చంద్రయ్య, హేమంత్ కుమార్ (టి ఎస్ యు టి ఎఫ్) లు పాల్గొన్నారు.

## శ్రీ సాయిస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు






**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మరియు పిల్లల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి మొదటి, రెండవ మరియు మూడవ బహుతులు అందచేశారు. విద్యార్థులలో మొదటి బహుమతి చంద్రకళ,రెండవ బహుమతి శ్రీ పియ, మూడవ బహుమతి సంజన మరియు విద్యార్థుల తల్లుల విభాగంలో మొదటి బహుమతి ఉమ దీక్షత, రెండవ బహుమతి హర్షిత మధురికి అందచేశారు. ప్రోత్సక బహుమతులు సఖ్యత, భవిష్య వనితలకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షురాలు శేషమ్మ, కరస్పాండెంట్ సాయిలీల, ,ప్రిన్సిపల్ బాలప్ప, రేఖా,అమీనా తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
9 జనవరి 2026

## రోడ్డెక్కితే క్షమంగా ఇంటికి తిరిగి వస్తామో లేదో - నరకప్రాయంగా వడ్డేపల్లి - రాజోలి ప్రయాణం: పట్టించుకోని పాలకులు, అధికారులు



**అలంపూర్ సూర్య న్యూస్ :** వడ్డేపల్లి నుండి రాజోలి పొలిమేర వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితిలో ఉంది. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ రహదారి గుంతలమయంగా మారి చెరువులను తలపిస్తోంది. పొలిమేర దాటే వరకు రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డంతా భారీ గుంతలు పడటంతో ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. గతంలో 15 నిమిషాల్లో చేరుకోవాల్సిన దూరానికి, ప్రస్తుతం గంట సమయం పడుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. గర్భిణీలు, రోగులను ఆసుపత్రికి తరలించే అంబులెన్స్‌లు ఈ రోడ్డుపై వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రయాణ సమయంలో విపరీతమైన దుమ్ము వల్ల శ్వాసకోశ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం దినపత్రిక నందు పలుమార్లు ప్రచురించిన అధికారులు బేఖాతరు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. "ప్రతి ఏటా సమస్య వస్తున్నా, కేవలం తాత్కాలిక పనులతో మమ అనిపిస్తున్నారని, శాశ్వత పరిష్కారం కావాలని" స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థిని



**మక్తల్ సూర్య న్యూస్ :** డిసెంబర్ 29 నుండి జనవరి 1 వరకు వరంగల్ జిల్లా అన్నారం షరీఫ్ గ్రామంలో జరిగిన 44వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళలల షూటింగ్ బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా జట్టు తరఫున, మహబూబ్ నగర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థిని సి. కీర్తి కుమారి పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో జట్టు మూడో స్థానం పొందుటకు కృషిచేసి, జాతీయస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళ క్రీడలకు సి. కీర్తి కుమారి ఎంపికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోచ్ ,బి.గోపాలం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన కీర్తి కుమారిని, డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపల్ జయప్రద, ఫిజికల్ డైరెక్టర్ రజిని , రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం అభినందించారు,కీర్తి కుమారి ఈనెల 9నుండి 12వరకు మహారాష్ట్ర సోలాపూర్ లో జరుగు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొనుటకు తరలి వెళ్లినట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రజిని తెలిపారు.ఫిజికల్ డైరెక్టర్ రజిని దగ్గర షూటింగ్ బాల్ క్రీడల్లో శిక్షణ పొంది,రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం సహకారంతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైందని అక్క సి. కస్తూరి సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలిపారు. అక్క కస్తూరి మాట్లాడుతూ మా చెల్లి జాతీయస్థాయి క్రీడల్లో రాణించుటకు కృషిచేసిన విశ్రాంత పిఈటి బి.గోపాలం, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రజిని పాషా కు కృతజ్ఞతలు తెలిపారు.జాతీయస్థాయి సీనియర్ మహిళ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన కీర్తి కుమారిని మహబూబ్ నగర్ షూటింగ్ బాల్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు ఏ. అడమ్స్ అడ్వకేట్, బి. పుష్ప పి ఈ టి అభినందించారు.

## బీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**అడ్డాకుల,** మూసాపేట మండల ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ ప్రకాష్ , అడ్డాకుల జిహెచ్ఎం శ్రీమతి జ్యోతి చేతుల మీదుగా బహుజన టీచర్స్ ఫెడరేషన్ 2026 క్యాలెండర్ లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్లను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని, హక్కుల కోసం పనిచేస్తూనే, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సంఘ నాయకులందరూ కృషిచేయాలని, భవిష్యత్తు తరాలకు మంచి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయ సంఘ నాయకులపై ఉందన్నారు. కార్యక్రమంలో బీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి కాడం బాల శంకర్, రాష్ట్ర కార్యదర్శి పవన్ కుమార్, విజయ్ కుమార్, మూసాపేట్ మండల ఇన్చార్జి సత్తయ్య,ఉపాధ్యాయులు, రాములు , కేదారేశ్వరి, సుధాకర్ రెడ్డి, రాఘవ, రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హిందువులపై దాడులకు నిరసనగా హిందూ సంఘాల ఐక్యవేదిక



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా నివసిస్తున్న హిందువులపై ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు దేశవ్యాప్తంగా ఆందోళనకు గురిచేస్తున్నాయని హిందూ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పోల కిషోర్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అమానుష ఘటనలను తీవ్రంగా ఖండిస్తూ, బాధిత హిందువులకు అండగా నిలిచేందుకు హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సీతారామాంజనేయ స్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ హిందువులకు న్యాయం చేయాలి. మైనారిటీలపై దాడులు ఆపాలి. మానవ హక్కులను కాపాడాలి. అనే నినాదాలతో ర్యాలీ మార్మోగింది. ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు కేవలం ఒక దేశానికి సంబంధించిన సమస్య కాదని, మానవత్వానికి సంబంధించిన అంశమని అన్నారు. అంతర్జాతీయంగా ఈ విషయంపై స్పందన రావాలని, బాధితులకు తక్షణమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో పాటు అంతర్జాతీయ సంస్థలు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు.ర్యాలీలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు జలాల్ శివుడు, సోమిశెట్టి రాజశేఖర్, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు పదిర భీమేష్, మరికళ్ళు మాజీ ఉపసర్పంచ్ బొల్లె జగన్, సుదర్శన్ రెడ్డి, లిటిల్ బర్డ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రఘుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు పరుమాల లక్ష్మకాంత్, శ్రీకాంత్, రామ్మల్లయ్య, చంద్రశేఖర్, లింగస్వామి, పరమేశ్, లింగా రెడ్డి, వెంకటేష్, రాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ నిరసన ర్యాలీ పెద్దకొత్తపల్లి ప్రాంతంలో జనారంజకంగా, శాంతియుతంగా కొనసాగింది.

## సామాజిక సేవ దృక్పథం కోసం ఎన్ఎస్ఎస్ శిబిరం : ప్రోగ్రాం అధికారి గోపాల్



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మండలం జూరాల గ్రామంలో గురువారం గత వారం రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) రెండో యూనిట్ వేసవి శిబిరం సందర్భంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కార్యక్రమ అధికారి గోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యాతో పాటు సేవా దృక్పథం పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ శిబిరాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరియు ఏ దానిలో లేదని తెలియజేశారు సమాజ సేవ చేయడం ద్వారా సమాజంలో గౌరవం లభిస్తుందని ఆయన తెలిపారు. గత వారం రోజులుగా గ్రామంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలను వివరించారు సహకరించిన గ్రామ సర్పంచ్ పాలకవర్గానికి గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. దేశానికి గ్రామాలలో పట్టుకొమ్మ లాంటిది గ్రామాలలో జాతీయ సేవా పథకా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దీని వలన గ్రామాల యొక్క వివరాలు తెలుసుకోవచ్చు సంభవిత గ్రామ ప్రజాప్రతినిధులకు తెలియజేయడానికి వీలు కల్పిస్తుందని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఒకరోజు ఓ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. గ్రామంలో చేసిన సేవ కార్యక్రమాలు సంతృప్తిని ఇచ్చాయని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూరాల సర్పంచ్ నర్సింలు ఉపసర్పంచ్ గోవిందు మాజీ సర్పంచ్ మహమూద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ గ్రామ కార్యదర్శి దాసు కళాశాల అధ్యాపకులు షకీల్ అహ్మద్, ఆంజనేయులు, అంజలన్న, అలివేలు దీక్షత లలిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పై ముగిసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

### - ఈ పథకంతో ముప్పు లేదని ముక్తకంఠంతో ఏకాభిప్రాయం తెలిపిన ప్రజా ప్రతినిధులు
### - రైతులు, రైతు సంఘాల సభ్యులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ కాలుష్య నియంత్ర ణ మండలి ఆధ్వర్యంలో మక్తల్ నారాయణ పేట కొడం గల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి దామరగిద్ద తండా లో గురువారం ఏర్పా టు చేసిన పర్యావరణ ప్రజా భిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. మూడు నియోజకవర్గాల నుంచి మూడు నియోజక వర్గాలలోని 7 మండలాల నుంచి ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, విశ్రాంత ఉద్యోగులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అందరూ ముక్త కంఠంతో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి పర్యావరణ ముప్పు, విఘాతం లేదని, వీలైనంత తొందరగా ఆ పథ కానికి పర్యావరణ అనుమ తులు ఇచ్చి ప్రారంభించాలని ఏకాభిప్రాయాన్ని తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాలుష్య నియం త్రణ మండలి(పి సి బి) హైద రాబాద్ ప్రాంతీయ కార్యాల యం నుంచి ఈ ఈ సురేష్ హాజరు కాగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, నీటి పారుదల శాఖ ఎస్. ఈ శ్రీధర్ పాల్గొన్నారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ లో భాగంగా ఏడు మండలాల నుంచి వచ్చిన వందలాది మంది సమక్షంలో 28 మంది వక్తలు తమ తమ అభిప్రా యాలను వెల్లడించారు. అందరూ మక్తల్ నారాయ ణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం పనులను తొందరగా ప్రారంభించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని, ఆ పథకం పూర్తి చేసి సాగు, తాగునీరు అందించాలని కోరారు. ఆ పథకం చేపడితే పర్యావరణానికి వచ్చే నష్టం ఏమీ లేదని, గాలి, నీరు, వాతావరణ కాలుష్యం ఏమీ జరగదని తేల్చి చెప్పారు. ఆ పథకం పూర్తి అయితే పర్యా వరణం ఇంకా మెరుగు అవు తుందని తెలిపారు. వెంటనే పథకం ప్రారంభించేందుకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని అధికారి సురేష్ ను వారు కోరారు. చివర్లో అధికా రి సురేష్ మాట్లాడుతూ పర్యా వరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో వచ్చిన అభి ప్రాయాలన్నింటిని నమోదు చేసుకున్నామని, మొత్తం కార్యక్రమాన్ని వీడియో చిత్రీక రణ చేయడం జరిగిందని, మీటింగ్ మినిట్స్ తో పాటు వీడియో ను కాలుష్య నియం త్రణ మండలి కి సమర్పిస్తా మని తెలిపారు. ఆ పథకంలో ఊట్కూర్ గ్రామం ముంపున కు గురయ్యే ఆస్కారమే లేదని, ఊట్కూరు మండల పరిసరాలలో సంచరించే జింకలను సంరక్షణ కేంద్రానికి తరలించేందుకు బడ్జెట్ కేటా యించడం జరిగిందని నీటి పారుదల శాఖ ఎస్. ఈ. శ్రీధర్ ఓ ప్రశ్నకు సమాధా నంగా బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జీ కుంభం శివకుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, పర్యావ రణ కన్సల్టెన్సీ కరీముల్లా, దామరగిద్ద తహసిల్దార్ తిరుపతయ్య, ఎంపీడీవో జయలక్ష్మి, దామరగిద్ద తండా సర్పంచ్ శరణ్ నాయక్, దామరగిద్ద సర్పంచ్ అద్దన్ కనికి రెడ్డి, బాపన్ పల్లి శ్రీను, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, రైతులు రైతు సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి - శాయిన్ పేట సర్పంచ్ మంజుల సుభాష్ రెడ్డి



**లింగాల, సూర్య న్యూస్:** మహిళ స్వయం సహాయక పొదుపు సంఘాలను పటిష్టపరుచుతూ, మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని శాయిన్ పేట సర్పంచ్ మంజుల సుభాష్ రెడ్డి అన్నారు. గురువారం గ్రామ సచివాలయం ప్రాంగణంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ మహిళల అభ్యున్నతికై పాటుపడాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా చేయుట అందించాలని సూచించారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళల పాత్ర కీలకమని భవిష్యత్ తరాల బాబు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితవు పలికారు. అర్హులైన వారందరికీ చీరల పంపిణీ జరిగేలా పక్కగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన బావికోసం బావిభారతపౌరులు




**రాజోలి సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు చేసిన ఈ పని నిజంగా అభినందనీయం. పాడుబడిన బావి ని శుభ్రం చేయడం ద్వారా వారు సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చారు. సాధారణంగా ఇలాంటి సేవా కార్యక్రమాల వల్ల కలిగే ఉపయోగాలు ఎన్నో ఉన్నాయి. చెత్తాచెదారంతో నిండిన బావిని శుభ్రం చేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితం కాకుండా ఉంటాయి. పాడుబడ్డ బావుల్లో నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు చేరే అవకాశం ఉంటుంది. వాటిని శుభ్రం చేయడం వల్ల వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చు చిన్న వయసులోనే విద్యార్థులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వారిలో బాధ్యతాయుతమైన పౌరసత్వ లక్షణాలు పెరుగుతాయి గ్రామ ప్రజలు చిన్నారులను అభినందించారు.

## సీఎం కప్ టార్చ్ ర్యాలీ



**ఆత్మకూరు /సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 7 తారీఖు నుండి 17వ తారీఖు వరకు సీఎం కప్ 2026 కు సంబంధించిన టార్చ్ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుంది, అందులో భాగంగా గురువారం రోజు ఆత్మకూరు పట్టణంలో జాతర మైదానం నుండి ప్రారంభించి సీఎం కప్ 2026 టార్చి ర్యాలీ పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల బాలుర ఉన్నత పాఠశాల మరియు విశ్వభారతి పాఠశాల విద్యార్థులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు .ముఖ్య అతిథులుగా విచ్చేసిన రహమతుల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ గారు టార్చ్ వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ బాలరాజు జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ బాలస్వామి సంతోష పిడి, అంబేద్కర్ పిఈటి మరియు బాలుర పాఠశాల ఉపాధ్యాయులు విజయభాస్కర్ మాధవరావు సిరాజుద్దీన్ , పురేందర్ గౌడ్, చంద్రశేఖర్ రాజు వెంకటేష్, శ్యామల సత్యమ్మ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆత్మకూరు మండల సీఎం కప్ ఇంచార్జ్ వెంకట్ పిడి తెలిపారు.

## ఘనంగావ స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్లో గురువారం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులలో ఆలోచన శక్తి రావడానికి అవకాశం ఉంటుందని సూచించారు. విద్యార్థులు తయారుచేసిన పలు ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుహేర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలి
## మండల విద్యాధికారి శివప్రసాద్



**సూర్య ఉండవల్లి న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు విద్యా బోధనలు అర్థమయ్యే విధంగా బోధించాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. గురువారం పల్లెపాడు ప్రభుత్వ పాఠశాల సందర్శించి. అక్కడ విద్యార్థుల విద్యా బోధనలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. జిఎస్టి స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు బాత్రూంలో వాషింగ్ గదులు నిర్మాణం కోసం ముందుకొచ్చినట్లు వారు తెలిపారు. గ్రామంలోని పెద్దల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం ఆశించదగ్గ విషయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు. ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సత్యారెడ్డి స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి
## - ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో రోడ్ సురక్ష అభియాన్‌ఉ2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి, అనంతరం రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలకు సంబంధించిన స్టిక్కర్లను అందజేసి, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ... వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం తప్పనిసరిగా పాటించాలని, వేగ నియంత్రణతో పాటు మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థులు చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకుని, కుటుంబ సభ్యులకు కూడా ఈ సందేశాన్ని చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మక్తల్ డయాలసిస్ సెంటర్ ను పరిశీలించిన నిమ్స్ నెఫ్రాలజీ బృందం..



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఉన్న డయాలసిస్ సెంటర్ ను నిమ్స్ నెఫ్రాలజీ బృందం గురువారం ఉదయం పరిశీలించింది. నిమ్స్ నెఫ్రాలజీ అసోసియేటెడ్ డాక్టర్ నిరంజన్ గణేష్, డాక్టర్ పార్వతి, సౌత్ డిజిఎన్అసోసియేట్ మేనేజర్ సిబ్గతుల్లా... డయాలసిస్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పరికరాలను తనిఖీ చేయడంతో పాటు రోగులను కలిసి వారి ఇబ్బందుల గురించి ఆరా తీశారు. డయాలసిస్ పేషెంట్లకు పరిస్థితి విషమిస్తే నిమ్స్ పరిధిలో నెఫ్రాలజీ విభాగానికి రావాలని సూచించారు.వారితోపాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వినుత,డయాలసిస్ సిబ్బంది లింగప్ప, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, తదితరులు ఉన్నారు.

## ముంబాయిలో స్వచ్ఛంద సంస్థల ఆత్మీయ సమ్మేళనం



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట సేవా సంస్థ ముంబై ధారవి సభ్యులు, నారాయణపేట చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు చలో క్షత్ర భూమి కార్యక్రమానికి వెళ్లి గురువారం ముంబాయిలోని దారవి అంబేద్కర్ స్కూల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నారాయణపేట నుంచి వెళ్ళిన చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులను సమాజ్ సేవా ముంబాయి సంస్థ సభ్యులు ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా చేయూత స్వచ్ఛంద సంస్థ,ముంబాయి సమాజ్ సేవా సంస్థ సామాన్యంగా పని చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలనువిస్తరించాలని నిర్ణయించారు. సహకరిస్తున్న సమాజ్ సేవా సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట చేయూత సేవ సంస్థ సభ్యులు ,సమాజ్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచి ఉపసర్పంచి వార్డు సభ్యులకు సన్మానం



**గోపాల్పేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర నూతనంగా ఎన్నికైన సర్పంచి కర్రోళ్ల స్వప్న ఉపసర్పంచ్ కేశవ వార్డు సభ్యులను పంచాయతీ కార్యదర్శి బాలరాజు సన్మానం చేశారు మొదటి గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనిత బాబు తదితరులున్నారు.

## గోపాల మిత్ర నూతన జిల్లా కమిటీ ఎన్నిక అధ్యక్షుడి గా వెంకటప్ప



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లా గోపాల మిత్రుల సంఘం నూతన కమిటీ ఎన్నికను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా గోపాల మిత్ర సంఘం అధ్యక్షుడిగా బి వెంకటప్ప ను ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రవి కోశాధికారి రమేష్ నాయక్ ఉపాధ్యక్షులు జి మల్లేష్ యాదవ్ బి రవి సలహాదారులు గా సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు ఆనంతరం నూతన అధ్యక్షుడు వెంకటప్ప మాట్లాడుతూ గోపాల మిత్రల సమస్యలపై నిరంతర కృషి చేస్తూ, నాకు అప్పగించిన భాద్యతలను సక్రమంగా నిర్వర్తిస్తనాని అన్నారు కార్యక్రమంలో గోపాలమిత్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల సాధన పీఆర్టీయూటీఎస్ తోనే సాధ్యం



**కృష్ణ సూర్య న్యూస్ :** ఉపాధ్యాయ సమస్యల సాధన పీఆర్టీయూటీఎస్ తోనే సాధ్యమని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి అన్నారు. 2026 ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా పీఆర్టీయూటీఎస్ సంఘం రూపొందించిన డైరీను గురువారం మండలంలోని ముడుమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్టీయూటీఎస్ సంఘం తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద సంఘమన్నారు. అదేవిధంగా పిఆర్టియు నాయకులు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం కృషి చేస్తూ పరిరక్షస్తున్నారని కొనియాడారు. అనంతరం పీఆర్టీయూటీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉపాధ్యాయుల నెలకొన్న ప్రతి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించబడ్డ ఏకైక సంఘం పీఆర్టీయూటీఎస్ అన్నారు. అత్యంత ప్రాధాన్య అంశం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానము రద్దు కొరకు పి ఆర్ టి యు ఉద్యమ బాట పట్టి పరిష్కారం కోసం అహర్నిశలు ప్రయత్నం చేస్తుందని, త్వరలోనే సమస్యల సాధన కోసం రాష్ట్ర సంఘంపై జిల్లా శాఖ ఒత్తిడి తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ అజయ్ కుమార్, ఉపాధ్యాయులు కార్యవర్గ సభ్యులు కురుమయ్య, శ్రీనివాసు, రమేష్, తిమ్మప్ప, మాధవి ,హేమ ,మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు క్రికెట్ కిట్ అందజేత



**కృష్ణ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు డా.వాకిటి శ్రీహరి , స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి , ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు గురువారం హిందూపూర్ గ్రామ యువకులకు క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని క్రీడాకారులు క్రీడలో మంచిగా రానించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని మహేష్ , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుకు షేక్ సర్ఫరాజ్ , గ్రామ అధ్యక్షులు శేకప్ప గౌడ , ఉప సర్పంచ్ వాకిటి బాబు , యువజన నాయకులు పల్లె సురేష్ ,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను రక్షద్దాం - బాలికలు చదివిద్దాం



**మాగనూర్ సూర్యన్యూస్:** మండలంలోని నేరెడగం గ్రామంలో ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమాని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపిఓ వెంకటమ్మ మాట్లాడుతూ మహిళ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని సలహా ఇచ్చారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. తదనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ వారు పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరేడగం సర్పంచ్ దాసరి వెంకటమ్మ, ఉప సర్పంచ్ రవిరాజా, వార్డు సభ్యులు డి ప్రకాష్,పాఠశాల ఉపాధ్యాయ బృందం ,షీ టీం బృందం పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
9 జనవరి 2026

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

### పిఎసిఎస్ జిల్లా ఆడిటర్ అధికారి టైటాస్ పాల్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** నీటి వసతులున్న రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆడిటర్ ఆఫీసర్ టైటాస్ పాల్ పేర్కొన్నారు.గురువారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొల్లూర్ రైతు వేదికలో మండలంలోని రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన టైటాస్ పాల్ మాట్లాడుతూ..రైతులు ఆయిల్ ఫామ్ సాగులో మెలకువలు పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించి మంచి లాభాలు పొందవచ్చు అన్నారు.ఆయిల్ పామ్ తోటలకు చీడపీడలు సోకే ఆస్కారం తక్కువని,మొక్కలు నాటిన నాలుగేళ్ల అనంతరం ఏటా ఎకరానికి 8నుంచి 12టన్నుల ఆయిల్ పామ్ కాయల దిగుబడి వస్తాయని,ఒక్కసారి మొక్కలు నాటితే పంట మొద లైనప్పటి నుంచి 30ఏళ్ల పాటు రైతు దిగుబడి పొందవచ్చని,కేవలం నీరు పెట్టి,ఎరువులు వేస్తే సరిపోతుందన్నారు. ఆయిల్‌ఫామ్ తోటలో అంతర్గత పంటలు సాగు చేసుకునే వెసుబాటు ఉంటుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటల సాగుకు ప్ర భుత్వం అత్యధికంగా సబ్సిడి అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ జిల్లా అధికారి గోపాల్ రెడ్డి, హెచ్‌ఓ మహేందర్,ఏఈఓ ధర్మేందర్,మండల పిఎసిఎస్ కార్యదర్శి హన్మంతు,రైతులు పాల్గొన్నారు.

## మంథన్ గోడ్ గ్రామానికి రూఅబశ్రీశ్రీ.8 లక్షల సొంత నిధులతో అంబులెన్స్ సౌకర్యం ..

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్ ..



**మక్తల్ సూర్య న్యూస్ :** మండల పరిదిలోని మంథన్ గోడ్ గ్రామానికి నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన రాజేందర్ గౌడ్..ఇచ్చిన మాట మేరకు 8 లక్షల రూపాయల సొంత నిధులతో అంబులెన్స్ వాహనాన్ని గురువారం రోజు కొనుగోలు చేశారు.పూర్తిగా తన సొంత నిధులతో గ్రామానికి అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన రాజేందర్ గౌడ్...సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత తొలిగా అంబులెన్స్ వాహనాన్ని కొనుగోలు చేశారు. అయితే వాహనంలో వైద్య పరికరాలు, ఇతరత్రా అమర్చి, ఈనెల 26 న గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబులెన్స్ వాహనాన్ని అధికారికంగా గ్రామపంచాయతీకి అందజేస్తానని తెలిపారు. కొనుగోలులో సర్పంచ్ రాజేందర్ గౌడ్ తో పాటు.. గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థుల మృతిపై సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలి

### - కెవిపిఎస్ మండల అధ్యక్షులు వెంకట రాములు




**పాలమూరు సూర్య న్యూస్:** మూసాపేట మండలం వేముల దళిత ప్రవళిక, మహబూబ్నగర్ పాత పాలమూరుకు చెందిన దళిత ఆది నవీన్ కుమార్ మృతి పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని కెవిపిఎస్ మూసాపేట్ మండల అధ్యక్షులు వెంకట రాములు డిమాండ్ చేశారు. దళిత ప్రవళిక ఆ దళిత ఆది నవీన్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ గురువారం మూసాపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 17వ తేదీన దళిత విద్యార్థిని ప్రవళికను గ్యాంగ్ రేప్ చేసి హత్య చేశారని, పోలీసులు మాత్రం ఒక్కడినే అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. పాత పాలమూరుకు చెందిన ఆది నవీన్ కుమార్ గ తేడాది నవంబర్ 9వ తేదీన కొత్తకోట సమీపంలోని రిజర్వాయర్లో పడి మృతి చెందాడని, నవీన్ కుమార్ ఎలా మృతి చెందాడు అనే విషయంపై పోలీసులు నిర్ధారణ చేయకపోవడం అత్యంత విచారకరమన్నారు. నవీన్ కుమార్ వెంబడి నలుగురు విద్యార్థులు వెళ్లినప్పటికీ నవీన్ ఒక్కడే మరణించడం పట్ల తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం దళిత విద్యార్థుల హత్య పైన ఎలాంటి చర్యలు తీసుకొకక పోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రవళిక నవీన్ కుమారుల మృతి పట్ల సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండన్న, యాదయ్య,నాగన్న,వెంకటన్న, నర్సింలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద 163వ జయంతి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయిజ మండల బిజెపి అధ్యక్షులు గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప హిందూధర్మ ప్రచారకుడని, యోగి మరియు వేదాంతవేత్త అని కొనియాడారు. 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభలలో భారతీయ సంస్కృతిని, హిందూ మత గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. ముఖ్యంగా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, పట్టుదల, ధైర్యంతో అనుకున్నది సాధించాలని ఆయన ఆకాంక్షించేవారని తెలిపారు. “లేవండి.. మేల్కొనండి.. లక్ష్యం చేరేవరకు విశ్రమించకండి” అంటూ వివేకానందుడు ఇచ్చిన పిలుపు నిరంతరం స్ఫూర్తిదాయకమన్నారు. ఏ దేశ భవిష్యత్తు అయినా ఆ దేశ మానవ వనరులపైనే ఆధారపడి ఉంటుందని, అట్టి వనరులను తీర్చిదిద్దడమే విద్య యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన ప్రపంచానికి చాటి చెప్పారని వివరించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు తూముకుంట అంజి, నాయకులు భీముడు, నరసింహులు, సతీష్, రాముడులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. కె. హనుమంతు, ఉపాధ్యాయులు నాగరాజు, సుదర్శన్, మహబూబ్ అలీ, కబుల్లా సాబ్, భవాని బాయి, శ్రీధర్ ఆచారి, సురేష్, సుధాకర్, రుహినా బేగం, శివ కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలకు వెంటనే సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి: ఐజ రెవెన్యూ ఇన్స్పెక్టర్కు వినతి



**ఐజ సూర్య న్యూస్ :** ఎస్సీ, ఎస్టీల తరహాలోనే బీసీలకు కూడా వెంటనే ‘బీసీ సబ్ ప్లాన్ణ ఏర్పాటు చేసి, చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలో ఎంపీడీవో మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ లకు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న వెనుకబడిన తరగతులకు (బీసీలకు) బడ్జెట్‌లో సరైన వాటా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సబ్ ప్లాన్ ఏర్పాటు ద్వారానే బీసీలకు న్యాయమైన బడ్జెట్ కేటాయింపులు జరుగుతాయని, జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి వాటికి చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బీసీల సామాజిక, ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంలో ప్రభుత్వం జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని కోరారు. ప్రభుత్వం గనుక బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. బీసీల హక్కుల సాధన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్ మరియు పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చేనేత రుణమాఫీలిస్టు లో పేరు రాకపోతే ఆ పేరు చేర్చుటకు 5000 రూపాయలు ప్రత్యేకంగా తీసుకుంటూ చేనేత రుణమాఫీ లిస్టులో పేరు నమోదు చేస్తున్నారు ఈ ప్రక్రియ ఈయన స్వతహాగా పేర్లను తొలగిస్తూ, మీకు మాఫీ రాదని భయంతో ఐదు వేలు చేనేత కార్మికులతో లంచం తీసుకుంటున్నారు. నిన్న కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తూ జాకెట్ లిఫ్ట్ మిషన్ పంపిణీ అమలు చేసిన దాని పంపిణీ చేయడం కూడా 100 రూపాయల వసూలు చేస్తున్నారు. గద్వాల జిల్లాకు పేరుగాంచిన చేనేత కార్మికులకు కడుపు కొడుతూ వారి రక్తాన్ని తాగుతున్న చేనేత ఉన్నత అధికారులు ఏడి గోవిందయ్య పై చర్యలు మాత్రం శూన్యం జిల్లా కలెక్టర్ ఏడి గోవిందయ్య పై చర్యలు తీసుకోకుంటే ఆయన చేస్తున్న అరాచకాలపై చేనేత కార్మికులతో నిరసనలు తప్పవని. కలెక్టర్ గారు చొరవతో ఏడి గోవిందయ్య పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి. లేదంటే పెద్ద ఎత్తున నిరసన చేసే కార్యక్రమాన్ని చేపడతామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంఘాల సంజీవరెడ్డి ప్రకటనలో తెలిపారు.

## లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్





**జోగులాంబ గద్వాల సూర్య న్యూస్:** అంధ విద్యార్థులు అక్షరమే ఆయుధంగా మలిచి, లూయిస్ స్ఫూర్తితో జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో జనవరి 4న అంధుల మార్గదర్శి లూయిస్ బ్రెయిలీ పుట్టినరోజు సందర్భంగా 217వ జయంతిని గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో ఉన్న లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలీ అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు బ్రెయిలీ లిపిని కనిపెట్టారన్నారు. గద్వాలలో ఇద్దరు విద్యార్థులతో 1993 లో ఈ పాఠశాల ఏర్పాటు చేయగా ప్రస్తుతం వందకు పైగా విద్యార్థులు ఇక్కడ చదువుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఈ పాఠశాలలో చదివిన 50 మంది విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. ఎలాంటి సాంకేతికత లేని 200 ఏళ్ల కిందటే లూయిస్ విద్య ప్రాముఖ్యతను గుర్తించి లిపిని కనిపెట్టడం వలన నేడు ప్రపంచవ్యాప్తంగా అతనిని స్మరించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షమానికి అనేక సంక్షమ పథకాలు ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్య, ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లను వినియోగించుకోవాలన్నారు. అంధులు ఎన్నికల్లో ఓటు వేసేందుకు వీలుగా ప్రత్యేక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అంధులు రహదారి దాటేటప్పుడు ఇబ్బంది పడకుండా సెన్సార్లతో కూడిన సాంకేతికతను వినియోగించి రహదారుల నిర్మాణం కూడా అక్కడక్కడ జరుగుతోందన్నారు. యుడిఐడి కార్డులు మంజూరు చేయడంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల గద్వాల మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి శివకుమార్ ను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అధికారులతో కలిసి పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ సునంద, డీఈవో విజయలక్ష్మి, పాఠశాల కార్యదర్శి రంగన్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## క్షణం నిర్లక్ష్యం ...జీవితాలు ఆగం : జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ఒక క్షణం నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తే నిండు ప్రాణం బలి అయి ఆ కుటుంబాలకు తీవ్ర విషాదం జీవితాలు ఆగం అవుతాయని నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. గురువారం తెలంగాణ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆన్ రోడ్ సురక్ష అభియాన్ స్పెషల్ క్యాంపె యిన్ పై ర్యాలీ నిర్వహిం చారు.ఈ ర్యాలీ జిల్లా కోర్ట్ నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక క్షణం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తే నిండు ప్రాణం బలి అవు తుందన్నారు. రోడ్డు నియమా లు మీ ప్రాణాలు కుటుంబాల భవిష్యత్తుని కాపాడేందుకు రూపొందించారని గుర్తు చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధ నల ప్రసంగం నియమాలు స్వేచ్ఛను పరిమితం చేయ వని అన్నారు. ప్రాణాలను కాపాడతాయని నొక్కి చెప్పాలనీ సిగ్నల్‌లను పాటించడం, వేగ పరిమితులు, హెల్మెట్‌లు,సీట్‌బెల్ట్‌లు ధరించడం వంటి ముఖ్య అంశాలను హైలైట్ చేయాలన్నారు. అదే సమయంలో ఫోన్లు, మద్యం తాగి వాహనాలు నడపడం ఆకస్మిక విన్యాసాలు వంటి అంతరాయాలను నివారిం చాలన్నారు,క్రమశిక్ష ణ అవగాహన ద్వారా డ్రైవర్లు, ప్రయాణీకులు పాదచారులకు సురక్షతమైన రోడ్లను సృష్టించాలన్నారు, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథరిటీ రూపొందించిన ప్రమాణ పత్రా న్ని చదివి విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివి ల్ జడ్జి వింధ్య నాయక్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.ప్రభాకర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మిపతి గౌడ్, ట్రాఫిక్ ఎస్.ఐ కృష్ణ చైతన్య, సీనియర్ జూనియర్ అడ్వకేట్స్, న్యాయశాఖ సిబ్బంది, శ్రీ సాయి స్కూల్, లిటిల్ స్టార్స్ స్కూల్, రవితేజ స్కూల్ విద్యార్థులు ప్రభుత్వ స్కూల్స్ ఉపాధ్యాయులు, పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

## కరాటేలో సత్తాచాటిన సిద్ధార్థ విద్యార్థులు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** కరాటేలో మండల కేంద్రంలోని సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన జీకే మాస్టర్ సోటోఖాన్ డు ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ప్రధాన పరీక్షలో దాదాపు 20మంది విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ బెల్టులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రూపవతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ గీతారాణి హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ బెల్టులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ చారి,పాఠశాల డైరెక్టర్ భాను ప్రతాప్,ఎగ్జామినర్ ఇలియాస్ మాస్టర్,సయ్యద్ మాస్టర్,అశ్వక్ మాస్టర్,లక్ష్మణ్ మాస్టర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతూ రైతులకు అధిక దిగుబడులు డిసిఓ కృష్ణ



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో నీటి సదుపాయం కలిగిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయని డిసిఓ కృష్ణ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కోయిలకొండలో ఉన్న రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీని, పలు అంశాల గురించి రైతులకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు విక్రమ్ తేజ్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ తిరుపతి గౌడ్ ,మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి ,పి ఎస్ సి ఎస్ జిల్లా ఆడిట్ అధికారి టైటాస్ పాల్, సీనియర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సీఈఓ శ్రీరామ్, సొసైటీ సిబ్బంది భాస్కర్ , మంగ్య నాయక్, ఆర్టికల్చర్ అధికారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ



**గోపాలపేట సూర్య :** రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వి రజిని ఆదేశాల మేరకు జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు 18 సంవత్సరాలు దాటిన తర్వాత వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేశారు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది ఎం రఘు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ రూల్స్ నియమ నిబంధనలను పాటించకపోవడం వలన దేశంలో రోడ్డు ప్రమాదాలు జరిగి చనిపోతున్నారని అన్నారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్మోహన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు దేవన్న వారా లీగల్ వాలంటరీ బంకల రవీందర్ అరుణ లెక్చరర్స్ పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా బీసీ జనసేన అధ్యక్షుడుగా రాజ్ కుమార్



**పాలమూరు సూర్య న్యూస్:** బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదేశానుసారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీసీ జనసేన అధ్యక్షుడు గా ఎల్వాటి రాజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప చేతుల మీదుగా ఆయన అధికార నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామాలు,మండలాలు, నియోజకవర్గాల వారీగా కమిటీ లు నియమించి, బీసీల సమస్యలపై, 42 శాతం రిజర్వేషన్ల కోసం అందరిని సంఘటితపరచి పోరాటం సాగిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య, చంద్రశేఖరప్ప లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత ప్రవళిక ఆది నవీన్ కుటుంబాలకు న్యాయం చేయాలి

### - తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల నిరసన



**పాలమూరు సూర్య న్యూస్:** దళిత ప్రవళిక,ఆది నవీన్ కుమార్ మృతిపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని మహబూబ్నగర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ వేముల గ్రామానికి చెందిన దళిత విద్యార్థి ప్రవళికను గ్యాంగ్ రేప్ చేసి హత్య చేశారని, మైనార్టీ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పాత పాలమూరుకు చెందిన ఆది నవీన్ నవంబర్ 9న కొత్తకోట దగ్గర రేణిగుంట రిజర్వాయర్ లో పడి చనిపోయా డని, నెలలు గడుస్తున్న అధికారులు ప్రభుత్వం వారి మరణం పట్ల అనుమానాలను నిర్ధారణ చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ ఘన్సీరామ్ గారికి వినతి పత్రం సమర్పించారు. ధర్నాలో సిఐటియు నాయకులు చంద్రకాంత్, రాజ్కుమార్, కమర్ అలీ కెవిపిఎస్ నాయకులు ఆది విష్ణు,రాజు, శ్రీనివాసులు, వెంకట్ రాములు, వెంకటలక్ష్మ నవాబ్ ఖాన్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కులు అందించిన చేసిన మాజీ ఎంపీటీసీ.



**కోయిల్ కొండా సూర్య న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలంలో ఉన్న కుత్బాబాద్ గ్రామపంచాయతీ లో ఉన్న గంటేలి అనిత ,గాయత్రి, గఫర్లకు మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ద్వారా దరఖాస్తు చేసుకున్న వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయ్యాయని తెలియజేశారు. అదేవిధంగా మండలంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సాయం అందించడానికి కృషి చేస్తానని మాజీ ఎంపీటీసీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కురుమయ్య రాజు ,చిన్న పాల్గొన్నారు.

## గ్రామాలలో కోడిపందెంలు ఆడుతున్న స్థావరంపై పోలీసుల దాడులు: మరికల్ ఎస్సై రాము



**మరికల్ మండలం** చిత్తనూర్ గ్రామ శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని కోడిపందాలు ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 19 మందిని పట్టుకొని వారి వద్ద నుండి 3 కోడిపుంజులను, 14 ద్విచక్ర వాహనాలను, 15వేల రూపాయలను, 16 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి గేమింగ్ ఆక్ట్ పై 19 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్సై రాము తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు ఆడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## ఎమ్మెల్యే మెగా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏదుట్ల గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు



**గోపాలపేట సూర్య:** వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి జన్మదిన సందర్భంగా వనపర్తి లో మండల పరిధిలోని ఏదుట్ల గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్ఐ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** సమాజంలో జరుగుతున్న వివిధ నేరాల పట్ల ప్రజలు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని లోకిరేవు గ్రామంలో గురువారం ఆయన మాట్లాడుతూ..ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని,డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు,ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎస్పి వెంకటేశ్వర్లు



**పాలమూరు సూర్య న్యూస్:** డివైఎఫ్ఐ నూతన సంవత్సర క్యాలెండర్ 2026ను టీఎస్పీ వెంకటేశ్వర్లు గురువారం తన కార్యాలయంలో డివైఫై నాయకులుతో కలిసి ఆవిష్కరించారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా ప్రభుత్వం నిరుద్యోగ భృతి,ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. ఉద్యోగాలు లేక చాలామంది నిరుద్యోగులు ఆత్మహత్యకు గురవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో విఫలం చెందిందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్, విజయ్, మనోహర్, హేమలత, గోపాల్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆహార హస్తకళల ప్రదర్శన



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** పట్టణంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ & పీజీ కళాశాల (స్వయంప్రతిపత్తి) లోని చరిత్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం ఆహార మరియు హస్తకళల ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు కాగితాలు, కొబ్బరి చిప్పలు, వాడి పారేసిన వ్యర్థ వస్తువులను ఏ మాత్రం వృథ చేయకుండా ఉపయోగకరంగా, ఆకర్షణీయమైన హస్తకళా వస్తువులుగా తయారుచేసి ప్రదర్శించారు. ఇది "వ్యర్థం నుండి ఉత్తమం" అనే భావనకు చక్కటి ఉదాహరణగా నిలిచింది. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆహారోత్సవం సందర్భంగా విద్యార్థినీలు చికెన్ బిర్యానీ, వివిధ రకాల మాంసాహార వంటకాలు, క్యారెట్ హల్వా, బీట్‌రూట్ హల్వా తదితర రుచికరమైన వంటకాలను తయారు చేసి ప్రదర్శించడంతో పాటు అమ్మకాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థినీల్లో స్వయం ఉపాధి దృక్పథాన్ని పెంపొందించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ జిల్లాలో హస్తకళల రంగంలో ప్రసిద్ధి చెందిన కవిత హాజరై మాట్లాడుతూ, వ్యర్థ వస్తువుల ద్వారా అనేక రకాల ఉపయోగకరమైన వస్తువులను తయారు చేయవచ్చని, ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఎస్ డిగ్రీ కళాశాలకు చెందిన శివ లెక్చరర్ ప్రసాద్ చరిత్ర విభాగం ఇన్‌చార్జిగా ముఖ్య అతిథిగా హాజరై హస్తకళా కార్యక్రమాన్ని తిలకించి విద్యార్థులను అభినందించారు. ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాల (స్వయంప్రతిపత్తి) ఉప ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్ ,ఉప ప్రిన్సిపల్ అనురాధ మేడం మాట్లాడుతూ, మన కళాశాలలో నూతన ఆవిష్కరణలతో తయారీ కార్యక్రమాలు చేపట్టి మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని సూచించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్గత నాణ్యత భరోసా విభాగం సమన్వయకర్త శ్రీదేవి చరిత్ర విభాగం ఇన్‌చార్జి డా. ఉషా లక్ష్మ ,చరిత్ర విభాగం (ఉర్దూ మాధ్యమం) అధ్యాపకురాలు అమీనా బేగం, ఈ. ధర్మతేజ, కె. ఆంజనేయులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని చంద్రాయని గడ్డ కాలనీకి చెందిన సౌడమోని బాలయ్య మృతి చెందడంతో ఆ కుటుంబానికి సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ స్పందించి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు అందజేశారు అదేవిధంగా మన్యం నాయక్ 2000 రూపాయలు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు 3000 రూపాయలు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాలరాజు రెండు వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఎద్దుల గోపాల్ గాజుల శీను కే బాలరాజు వెంకటయ్య తదితరులున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయి



**ఇటిక్యాల సూర్యన్యూస్:** క్రీడలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకే కాక ఒక జట్టుగా పనిచేసేందుకు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. గురువారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్ లో పోలీస్ సిబ్బందికి మూడు రోజులపాటు నిర్వహించిన వార్షిక క్రీడల పోటీల ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా వివిధ కంపెనీల బెటాలియన్ సిబ్బంది కవాతును కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో సమర్థవంతంగా పనిచేసేందుకు శారీరకంగా దృఢంగా ఉండడం ప్రధానమని పేర్కొన్నారు. ఏటా నిర్వహించే క్రీడల పోటీల సందర్భంగానే కాకుండా ప్రతినిత్యం ఇక్కడ పోలీస్ సిబ్బంది వ్యాయామం చేస్తూ, వివిధ క్రీడల్లో సాధన చేస్తూ ఫిట్ గా ఉండాలని సూచించారు. విజేతలుగా ఎవరు నిలిచినప్పటికీ పోటీల్లో పాల్గొనడం, టీం స్ఫూర్తితో ఆడడం ముఖ్యమని తెలియజేశారు. బెటాలియన్ అతిథిగృహం విస్తరణకు కలెక్టర్ నిధుల నుండి రూ.10 లక్షలు ఇవ్వడం జరిగిందని, భవిష్యత్తులోనూ తన వంతుగా సహకారం అందిస్తానని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, బందోబస్తు సమయంలో బెటాలియన్ పోలీసులు అందజేస్తున్న సేవలు ఎంతో విలువైనవనీ కొనియాడారు. అనంతరం వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన బెటాలియన్ సిబ్బందికి కలెక్టర్ పతకాలు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బెటాలియన్ అధికారులు కలెక్టర్ కు జ్ఞాపిక అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ జయరాజు, అసిస్టెంట్ కమాండెంట్లు పాణి, నరేందర్ రెడ్డి, ఏవో తాజుద్దీన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం నందు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**దరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహము నందు ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద గొప్ప హిందూధర్మ ప్రచారకుడని, యోగి మరియు వేదాంతవేత్త అని కొనియాడారు. 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభలలో భారతీయ సంస్కృతిని, హిందూ మత గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. ముఖ్యంగా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, పట్టుదల, ధైర్యంతో అనుకున్నది సాధించాలని ఆయన ఆకాంక్షంచేవారని తెలిపారు. “లేవండి.. మేల్కొనండి.. లక్ష్యం చేరేవరకు విశ్రమించకండి” అంటూ వివేకానందుడు ఇచ్చిన పిలుపు నిరంతరం స్ఫూర్తిదాయకమన్నారు. ఏ దేశ భవిష్యత్తు అయినా ఆ దేశ మానవ వనరులపైనే ఆధారపడి ఉంటుందని, అట్టి వనరులను తీర్చిదిద్దడమే విద్య యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన ప్రపంచానికి చాటి చెప్పారని వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నర్సింలు జిల్లా ప్రెసిడెంట్ రఘువంశి మరియు నాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం భరోసా.

**- సర్పంచ్ చిట్టెమ్మ జలాల్ శివుడు**





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని పెద్దకారుపాముల గ్రామంలో ఎన్ఎఫ్‌బీఎస్ (జాతీయ కుటుంబ ప్రయోజన పథకం) కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను అర్హులైన బాధిత కుటుంబాలకు సర్పంచ్ చిట్టెమ్మ జలాల్ శివుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబానికి ఆధారమైన తల్లి, తండ్రి అకస్మాత్తుగా మృతి చెందితే ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక కష్టాలను ఎదుర్కొంటుందని అన్నారు. అటువంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఇది కేవలం డబ్బు సహాయం మాత్రమే కాకుండా, బాధిత కుటుంబానికి ధైర్యం ఇచ్చే చర్యగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో పేదలు, బలహీన వర్గాల సంక్షమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని అన్నారు.గ్రామంలో భర్తను లేదా భార్యను కోల్పోయిన కుటుంబాలను గుర్తించి, వారికి పథకం వివరాలు తెలియజేసి దరఖాస్తులు చేయించామని సర్పంచ్ తెలిపారు. అర్హులెవ్వరూ మిస్ కాకూడదనే ఉద్దేశంతో గ్రామస్థాయి నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారని చెప్పారు. ఆ కృషి ఫలితంగానే ఏడు కుటుంబాలకు ఆర్థిక సహాయం మంజూరైందని వివరించారు.ఈ సందర్భంగా చిర్కపల్లి పార్వతమ్మ, సంగీనపల్లి చిట్టమ్మ, మెరుగు పుష్ప, మెరుగు లక్ష్మ, మెరుగు లావణ్య, సదగొండ బాలమ్మ, పల్లెమోని నీలమ్మలకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు పధిర బీమేష్, జిల్లా క్రీడల కన్వీనర్ దండుగుల మద్దిలేటి, గ్రామ బీజేపీ అధ్యక్షుడు బంటుపల్లి శివతో పాటు వార్డు సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, కష్టకాలంలో తమకు అండగా నిలిచిన కేంద్ర ప్రభుత్వానికి, అలాగే పథకం తమకు అందేలా కృషి చేసిన గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు గజ్జి సురేష్, మన్‌కీబాత్ ప్రముఖ్ గజ్జి రమేష్, లింగస్వామి, ఎల్లయ్య, లింగారెడ్డి, బాలపీర్ బాలు, కావాలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి.

**- వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్.**





**శ్రీ రంగాపూర్ సూర్య న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు రవికుమార్ కోరారు.ఈ మేరకు శ్రీరంగపురం మండల కేంద్రంలో టిఆర్పి పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు,రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు డీప్టీ తాసిల్దార్ కు గురువారం నాడు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూౌ తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సామాజికం,ఆర్థిక,విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు,చట్టపరమైన రక్షణ అత్యంత అవసరమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటి వరకు బీసీల కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా మిగులు చూపడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రతి బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని,ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 50 శాతం పైగా నిధులు కేటాయించాలన్నారు.అలాగే బీసీల కోసం కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధత కల్పించాలని కోరారు. విద్యా రంగంలో ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని, విదేశీ విద్యానిధి పథకాన్ని మరింత సరళతరం చేయాలని సూచించారు.నిరుద్యోగ బీసీ యువతకు,సంప్రదాయ కుల వృత్తులపై ఆధారపడిన వారికి ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణనలో బీసీలకు సంబంధించిన నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని కోరారు.కేవలం నినాదాలతో కాకుండా,నిధులతో కూడిన చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ద్వారానే బీసీలకు నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించడంలో జిల్లాను మొదటి స్థానంలో నిలుపుదాం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**- రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారు:జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**- ప్రతి ఒక్కరు తప్పక హెల్మెట్ ధరించాలి :జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** రోడ్డు భద్రత నియమాలు పాటించడంలో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుదామని ఎమ్మెల్యే. తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి ప్రాంగణం నుండి నల్ల చెరువు వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ.సునీతతో కలిసి జెండా ఊపి ప్రారంభించడమే కాకుండా స్వయంగా ర్యాలీలో పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించని వారికి తాము కూడా ఎప్పటికీ సహకరించబోమని కరాఖండిగా చెప్పారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు.అధికారులు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా ప్రభుత్వ సిబ్బంది కూడా ప్రతి ఒక్కరు నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు భద్రత నియమాలు పాటించడంలో వనపర్తి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుదామని చెప్పారు.పదో తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిరోజు రోడ్డు భద్రతపై కొంత అవగాహన కల్పించాలని సూచించారు.రాష్ డ్రైవింగ్ కారణంగా జీవితాలను నాశనం చేసుకోకుండా, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు.కాలికో, చేతికో ప్రమాదం జరిగితే కృత్రిమ అవయవాలను అమర్చడానికి వీలుంటుంది కానీ తలకు గాయాలయితే ప్రాణాలకే ప్రమాదం కాబట్టి హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు.రోడ్ సేఫ్టీ పై పత్రిక విలేకరులు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కథనాలు రాయాలన్నారు.

**నాలుగు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారు:కలెక్టర్. ఆదర్శ్ సురభి :** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బైక్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు.రోడ్డు భద్రత నియమాలు మనం పాటించడమే కాకుండా ఎదుటివారిలో కూడా అవగాహన కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు భద్రత వారోత్సవాలను మార్చి మాసోత్సవాలుగా నిర్వహిస్తున్నారన్నారు.

**హెల్మెట్ తప్పకుండా ధరించాలి:ఎస్పీ.సునీత :** జిల్లా ఎస్పీ.సునీత మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల ద్వారా నిత్యం ఎంతో మంది మరణిస్తున్నారని, కాబట్టి ప్రజలు ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ పాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు.తల్లిదండ్రులు పిల్లలకి ఆధునిక ద్విచక్ర వాహనాలు కొనివ్వడమే కాకుండా వారు అత్యధిక వేగంతో వెళ్లకుండా కంట్రోల్ కూడా చేయాలన్నారు.యువత అధిక వేగం వల్ల అనర్థాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు.యువత కొంతమంది స్టైల్ కోసం హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యం చేస్తారని,ఆ పద్ధతి ప్రాణాలకే ముప్పు తెస్తుందని చెప్పారు.కాబట్టి ప్రతి ఒక్కరు బైక్పై వెళ్లేటప్పుడు రోడ్ సేఫ్టీ రూల్స్ పాటిస్తూ హెల్మెట్ ధరించి వెళ్లాలని తెలియజేశారు.బైక్ ర్యాలీ సందర్భంగా నల్లచెరువు కట్టపై రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి మానస, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, ఇతర అధికారులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



**వెల్దండ సూర్య న్యూస్.** మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శివాలయం. ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి. గురువారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్. 51.516. రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో. ఆలయ కమిటీ సభ్యులు. ప్రభాకర్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. ఉప సర్పంచ్. కొండలు. మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్. డీలర్ మైసయ్య. యాదయ్య. గౌరీ శంకర్. నరసింహ. సందీప్. లాలయ్య. రమేష్. బాలయ్య. జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చ జరగలేదు : జాన్ వెస్లీ



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చ జరగలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. గురువారం అచ్చంపేట పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు 2500, కళ్యాణ లక్ష్మతో పాటు తులం బంగారం, తోపాటు గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయలు, సబ్సిడీ వంటి సంక్షమ పథకాలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నేతలు పర్వతాలు, దేశ నాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో బోరుకు మరమ్మత్తులు చేసిన మున్సిపల్ సిబ్బంది



**అచ్చంపేట సూర్య న్యూస్ :** టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట పట్టణంలోని 17వ వార్డు టంగాపూర్ లో బోరు చెడిపోవడం వలన కాలనీలో నేటి ఎద్దడి ఏర్పడగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ వెంటనే సిబ్బంది పంపి కాలనీలో ఉన్న బోరు మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి నార్మల్ విష్ణు మరియు ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు గౌస్ బాష ఎస్కే అమీర్, ఏళ్లి కంటి అంజి, బుద్ధుల వెంకటేష్, కాలనీవాసులు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి : ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల, సూర్య న్యూస్ :** విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. గురువారం దత్తారం ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు టీచింగ్ డైరీ ప్రకారం విద్యా బోధన చేయాలని ఆదేశించారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. మెనూ ప్రమాణాలు పాటిస్తూ మధ్యాహ్న భోజనాన్ని అందించి ప్రభుత్వ లక్ష్యన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంతో యువకుడి వృత్తి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని గౌరారం గ్రామంలో గురువారం యువరైతు చింతకుంట బాలరాజ్(24) తన పొలం వద్ద బోరు మోటారు ఆన్ చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు తీగెలను తాకి విద్యుత్ ప్రమాదానికి గురై అక్కడికక్కడే చనిపోయాడు, సంఘటనపై తండ్రి ఏకాశి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెడ్ కానిస్టేబుల్ సురేందర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి : హౌసింగ్ ఏఈ రాజవర్ధన్ రెడ్డి



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని చంద్రబండ తండా గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వెంటనే నిర్మాణం చేసుకోవాలి అని మండల హౌసింగ్ ఏఈ రాజవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామంలో మంజూరైన ఇండ్ల పురోగతిని పరిశీలించేందుకు గురువారం ఆయన గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కేలవత్ చిట్టి, ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి మహేష్ గారుల ఆధ్వర్యంలో అధికారులు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇంకా ప్రారంభం కాని ఇండ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఏఈ రాజవర్ధన్ రెడ్డి ఇప్పటికీ నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా వెంటనే పనులు మొదలుపెట్టాలి. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. ఇప్పటికే నిర్మాణం కొనసాగుతున్న ఇండ్లకు సంబంధించి పెండింగ్ బిల్లులు సంక్రాంతి పండుగ అనంతరం లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయి అని ఆయన భరోసా ఇచ్చారు. దీంతో లబ్ధిదారుల్లో ఉత్సాహం నెలకొంది. ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, అధికారుల సూచనల మేరకు పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఈజియస్ అధికారి శ్రీను, గ్రామ నాయకులు కేతావత్ భాస్కర్, కేతావత్ జరుపుల నరేష్ నాయక్, హరిసింగ్ నాయక్, కాట్రావత్ రాము నాయక్, నేనావత్ సంతోష్, పాత్లావత్ లాలు, పాత్లావత్ సంతోష్, మూడావత్ రామ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు గ్రామస్థులతో నేరుగా మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయితే పేదల సొంతింటి కల నెరవేరుతుందని, గ్రామ అభివృద్ధికి ఇది కీలక అడుగుగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన డీఎల్ఎస్ఏ

### - చట్టాలపై జ్ఞానంతోనే సురక్షత సమాజం ఏసీపీ శ్రీరామ్ ఆర్య



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథరిటీ ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో లీగల్ అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఏసీపీ శ్రీరామ్ ఆర్య, డిప్యూటీ జిల్లా లీగల్ సర్వీసెస్ అథరిటీ అధికారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి చట్టాలపై విస్తృత అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం అమలు విధానం, ప్రజలకు న్యాయ సహాయం అందించడంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథరిటీ నాగర్‌కర్నూల్, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి లీగల్ సర్వీసెస్ సంస్థల పాత్రను వివరించారు. పేదలు, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం ఎలా అందుతుందో సులభమైన ఉదాహరణలతో తెలిపారు. వికలాంగుల హక్కులపై మాట్లాడుతూ వికలాంగత బలహీనత కాదని, వారికి సమాన హక్కులు, అవకాశాలు, గౌరవం కల్పించాల్సిన బాధ్యత సమాజానిదేనని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో వ్యవహరించినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. బాల కార్మిక చట్టాలపై అవగాహన కల్పిస్తూ 14 సంవత్సరాల లోపు పిల్లలను పని చేయించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. పిల్లలకు చదువు, ఆరోగ్యం, భద్రత ఎంతో ముఖ్యమని చెప్పారు. అలాగే బాల్య వివాహాలపై మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు అమ్మాయిలకు, 21 ఏళ్ల లోపు అబ్బాయిలకు వివాహం చేయడం నేరమని, ఇలాంటి వివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తాయని హెచ్చరించారు. పిల్లలపై లైంగిక వేధింపులు, దుర్వినియోగం, హింస వంటి ఘటనలు కఠినంగా శిక్షర్హమైన నేరాలని వివరించారు. ఇలాంటి ఘటనలు జరిగితే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీస్ శాఖకు బాలల సహాయ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. జువెనైల్ జస్టిస్ చట్టం గురించి వివరిస్తూ, చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన పిల్లలను శిక్షంచడం కంటే సరిదిద్దడం, మార్గనిర్దేశం చేయడం, పునరావాసం కల్పించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పిల్లలకు ప్రేమ, శ్రద్ధ, సరైన మార్గదర్శనం అందిస్తే వారు మంచి పౌరులుగా మారతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. శివుడు, ఎం. నందీశ్వర్, పి. ప్రమీల, ఎం. రమాదేవి, ఎం. సాలమ్మ, బి. మంజుల, కె.పి. సుజాత, సరళా దేవి, గాయత్రి, కురుమయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం దోహదపడిందని పాఠశాల విద్యార్థులు, టీచర్లు పేర్కొన్నాయి.

## ప్రజల సహకారంతో దాసర్లపల్లి ఆదర్శ గ్రామంగా మారాలి : సర్పంచ్ రమేష్ రెడ్డి



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** దాసర్లపల్లి గ్రామ నూతన సర్పంచ్ శ్రీ బోధనపల్లి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి గ్రామసభ విజయవంతంగా జరిగింది. ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న 11 కేవీ విద్యుత్ తీగల తొలగింపు, మురికి కాలువల శుభ్రత, పారిశుధ్య మెరుగుదల, తాగునీటి సమస్య పరిష్కారం, అలాగే పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మరియు విద్యా సౌకర్యాల అభివృద్ధిపై సభలో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి అందరి బాధ్యత అని, ప్రజల సహకారంతో దాసర్లపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఉప సర్పంచ్ పొన్నగంటి శంకర్ పంచాయతీ సెక్రెటరీ పవన్ కుమార్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతం కావాలి ఆర్థికంగా ఎదగాలి : కొత్తచెరువు తాండ సర్పంచ్ దేవి హంఖ్యా నాయక్



**లింగాల, సూర్య న్యూస్:** మహిళలు ఆర్థిక సాధికారికత కోసం సంఘాలను బలోపేతం చేసుకుంటూ పొదుపు చేసుకుని అన్ని రంగాలలో ఎదగాలని కొత్తచెరువు తాండ సర్పంచ్ దేవి హంఖ్యా నాయక్ అన్నారు. గురు వారం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పొదుపు సంఘాల్లో భాగస్వాములను చేసి సంఘాలను బలోపేతం చేసి ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. మహిళలను ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళలను చైతన్య పరుచుతూ వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ సంఘాలు తరచుగా సమావేశమయ్యి సంఘాల నిర్మాణం వాటి పరిస్థితులు, ఉపాధి, పొదుపు పథకాలపై చర్చించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాట్రావత్ దేవి, ఉప సర్పంచ్ శేఖర్ గ్రామైక సంఘం అధ్యక్షురాలు సల్కాటి సుజాత, కోశాధికారి లక్ష్మ, గ్రామ వార్డు మెంబర్లు వివోఏ బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యానిధి తో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తా- ఎం ఎల్ ఎ శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులపై ఉందని మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహబూబ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ మాట్లాడుతూ, విద్యానిధి ద్వారా వీలైనంత సహకారం అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యను ప్రథమ లక్ష్యంగా పెట్టుకుని అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని పాఠశాల స్థాయిలో విద్యార్థులకు సమర్థవంతంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ప్రవీణ్ కుమార్, టీ ఎస్ జి ప్రధానోపాధ్యాయ జిల్లా అధ్యక్షులు అనంతప్ప, ప్రధాన కార్యదర్శి జగదీష్ కుమార్, ట్రెజరర్ అబ్దుల్ హక్ ,బాలు యాదవ్, మండల విద్యాధికారులు మంజుల, నాగేంద్రమ్మ సుధాకర్,బాల్ రామ్,ఇబ్రహీం ,మిన్హాజ్ ,శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## శివాజీ సేవాసమితి క్యాలెండరు ఆవిష్కరణ



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద శివాజీ సేవాసమితి 2026 నూతన క్యాలెండర్‌ను అధ్యక్షులు పురం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బృంగి వివేకనంద, వి, నరేష్ గౌడ్, భాష మౌని రవి, వీ రెడ్డి మధుసూదన్ రెడ్డి, పసుల దామోదర్ రెడ్డి, ప్రసాద్ చారి, కుడుముల శేఖర్ రెడ్డి, దేవల్ రా అంజి, కార్తీక్ గుప్తా, మనోహర్, అభిలాష్ గౌడ్, రమేష్ యాదవ్, బాల గౌడ్, పురం మహేశ్వర్ రెడ్డి, నరేష్ గుప్తా, తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాంపల్లి మాజీ సర్పంచ్ వేమారెడ్డి జన్మదిన వేడుకలు



**ధరూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం జాంపల్లి మాజీ సర్పంచ్ వేమారెడ్డి జన్మదిన వేడుకలు ధరూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు నాయకులు వేమారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాడి రైతులకు 10లక్షల చెక్కు మంజూరు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పోమాల పాడి రైతులకు 10లక్షల చెక్కు మంజూరు అయ్యింది. ఇటీవల కాలంలో పాడి రైతులకు పెండింగ్ బిల్లులు విడుదల కాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని పోమాల విజయ డైరీ ప్రెసిడెంట్ నరేష్ ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన ఉన్నత అధికారులు గురువారం రూ. 10లక్షల చెక్కును మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ..మా పాడి రైతుల ఆర్థిక సమస్యను పరిష్కరించిన డిసిసిబి సీఈవో రవికాంత్ రెడ్డి,డిడి శ్రీనివాస్,జేడీఎం రమేష్,జిల్లా పశు వైద్య అధికారి మధుసూదన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి-డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలోని పిజి కళాశాల ప్రిన్సిపాల్, కె12 ఎడ్యుకేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌తో కలిసి గురువారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. డా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్లేసెమెంట్ డ్రైవ్ తో యువత ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని అన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఎంబిఎ మరియు ఎంసిఎ పూర్వ విద్యార్థుల కోసం క్యాంపస్ ప్లేస్‌మెంట్ నిర్వహించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లలో వినోద్ హెచ్ఆర్, నరసింహ ఆపరేషన్ మేనేజర్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ పాల్గొన్నారు.

## అకారణంగా వ్యక్తిపై దాడి.. ముగ్గురిపై కేసు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** అకారణంగా వ్యక్తిపై దాడి చేసిన ముగ్గురి పైన కేసు నమోదు అయినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సిద్దోటం గ్రామానికి చెందిన వల్లూరు చిన్న వెంకటయ్య(43)అనే వ్యక్తి ఈనెల 4వ,తేదీన అనారోగ్యంతో ఇంటిదగ్గర ఉండగా,అదే గ్రామానికి చెందిన నేతికొప్పుల చంద్రశేఖర్,పద్మమ్మ,చెన్నయ్యలు,తన ఇంటి దగ్గర ఉన్న వెంకటయ్యను కులం పేరుతో దూషిస్తూ దాడి చేస్తుండగా,అదే గ్రామానికి చెందిన వెంకటయ్య, చెన్నయ్య, శరత్‌లు వచ్చి దాడి నుంచి వెంకటయ్యని విడిపించడం జరిగిందని, గురువారం వెంకటయ్య తనపై కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## 10న జరిగే విద్యార్థి సభను జయప్రదం చేయండి - టీవియూవి



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సభకు సన్నాహక కార్యక్రమంగా పాలమూరు విశ్వవిద్యాలయ సందర్శన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించబోయే రాష్ట్రస్థాయి సమావేశానికి సన్నాహకంగా, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల సందర్శన కార్యక్రమంలో భాగంగా ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు డాక్టర్ కంచర్ల బద్రి ఆధ్వర్యంలో నాయకులు గురువారం పాలమూరు విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు, పాలమూరు విశ్వవిద్యాలయానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో ఒక సెమినార్ కూడా నిర్వహించబడింది. ఈ సెమినార్‌లో విద్యార్థినిఉవిద్యార్థులు, ఉద్యమకారులు పాల్గొని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు జరిగిన అన్యాయాలను ప్రస్తావించారు. తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలిచి మొట్టమొదటిగా పోరాటానికి నాంది పలికింది విద్యార్థి ఉద్యమమేనని, తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల త్యాగాలు అపారమని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన రాజకీయ శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగం కుమారస్వామి గారు మాట్లాడుతూ, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులను ప్రభుత్వాలు తగిన విధంగా ఆదుకోవాలని, వారికి సరైన ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారులు అంటే కేవలం కోర్టు కేసులు ఉన్నవారే కాకుండా, కేసులు లేకపోయినా తమ జీవితాలను పణంగా పెట్టి ఉద్యమాన్నే జీవితంగా గడిపిన ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు విశ్వవిద్యాలయాల విద్యార్థులు కూడా ఉద్యమకారులేనని స్పష్టం చేశారు. అలాంటి వారిని కూడా ప్రభుత్వం గుర్తించి ఉద్యమకారులుగా గుర్తింపు ఇచ్చి, ఐడీ కార్డు, పెన్షన్, ప్రతి ఉద్యమకారుడికి 400 గజాల ఇళ్ల స్థలం కేటాయించి, గౌరవప్రదమైన జీవనం కోసం ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ఉద్యమ కారులను విస్మరిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు వారి అర్హతకు తగిన సూపరింద్రు తదితర పోస్టులు కేటాయించి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. నీళ్లుఉనిధులుఉనియామకాలు అనే ఆశయంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ, నియామకాల విషయంలో ఇప్పటికీ నిరుద్యోగ యువత ఆశించిన ఫలితాలు రాకపోవడానికి ప్రభుత్వాల వైఫల్యమే కారణమని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా ఉద్యమకారులను గుర్తించి, విద్యాఉఉద్యోగఉఉపాధి అవకాశాల్లో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రేపు 10వ తేదీన సూర్యాపేటలో నిర్వహించనున్న తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, డాక్టర్ ఏం. గాలేన్న మరియు విద్యార్థి ఉద్యమం కారుల నాయకులుకంచర్ల బద్రి (టీయువివి అధ్యక్షుడు) రవీంద్ర నాయక్ఉస్మానియా యూనివర్సిటీ అధికార ప్రతినిధి) నరసింహ (తెలంగాణఉద్యమ గాయకుడు పాలమూరు యూనివర్సిటీ), పుట్ట రంజిత్( రాష్ట్ర అధ్యక్షుడు) అన్వర్ భాష (పాలమూరు యూనివర్సిటీ ), వినోద్ కుమార్పాలమూరు యూనివర్సిటీ ,పుట్ట కుమారస్వామి సుజాత చిట్టమోని రాము,రాములు , నగేష్ కుమార్ , నాగార్జున , మధుసూదన్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో అలంపూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తాం

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**అలంపూర్ సూర్య న్యూస్ :** గురువారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మున్సిపాలిటీలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బీజేపీ అలంపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో హరిత హోటల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు తపాలా రామాంజనేయులు, అలంపూర్ 2023 కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తపాలా రామాంజనేయులు మాట్లాడుతూ అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి సత్తా చాటాలని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలదే అని స్పష్టం చేశారు. ప్రస్తుత పాలకులు, గత పాలకులు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, ఎన్నికలు పూర్తయ్యాక ప్రజలను మరిచిపోయారని తీవ్ర విమర్శలు చేశారు. వారి పాలన ప్రజల కోసం కాకుండా, అధికారులను సంతృప్తిపరచడానికే పరిమితమైందని ప్రజల మౌలిక సమస్యలపై వారికి చిత్తశుద్ధి లేదన్నారు.. పాలకులు మారినా పాలన విధానం మారలేదని, వారి నిర్లక్ష్యంతో అలంపూర్ మున్సిపాలిటీలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలు ఏళ్ల తరబడి అలాగే కొనసాగుతున్నాయని అన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున బలమైన అభ్యర్థిని నిలబెట్టి గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ సహకారంతో, కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు తీసుకువచ్చి అలంపూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మార్చే అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ జిల్లా సెక్రెటరీ సుధాకర్ యాదవ్ సీనియర్ నాయకుడు నాగేశ్వర్ రెడ్డి, మహేష్ జిల్లా ఇటీసెల్ ఇన్చార్జి వినీత్ కుమార్ మద్దిలేటి హేమంత్ మాజీ మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి లింగన్వాయ్ రవి వెంకటస్వామి పాల్గొన్నారు.

## దేవరకద్ర పిహెచ్‌సిలో సంపూర్ణ సురక్ష అద్వర్యంలో అడ్వకేసీ కార్యక్రమం

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శరత్ చంద్ర




**దేవరకద్ర సూర్య న్యూస్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంపూర్ణ సురక్ష స్కిమ్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన టెస్ట్ లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శరత్చంద్ర సూచించారు. హెచ్ఐవి ఏ ఐ డి ఎస్ టివి ఎస్టిఐ హైపటైటిస్ బి, 1097 సేవలు, సిఫిలిస్ వంటి వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఐ సి టి సి సేవలతోపాటు కొత్తగా ప్రారంభించిన సంపూర్ణ సురక్ష కేంద్రం నుండి హెచ్ఐవి సేవలు తోపాటు పైన పేర్కొన్న అన్ని సర్వీసులు ఉచితంగా పరీక్షించి తగినటువంటి మందులతో పాటు సేవలు రెండు సంవత్సరాల వరకు ఫాలోఫ్ చేసి పరీక్షలు చేస్తారని, కౌన్సిలింగ్, సేవలు, మందులు, పూర్తిగా సర్వీస్ అందిస్తారని తెలిపారు. దేవరకద్ర ఎస్సై బి నాగన్న మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పరంకిషన్ సిహెచ్ఓ మాట్లాడుతూ హెచ్ఐవి నుంచి ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ఎంబిడిఓ, ఎన్ జిఓ ప్రాజెక్ట్ మేనేజర్ పి నోవహు ఎం బి డి ఓ కోర్ టిఐ సర్వీసెస్ గురించి వివరించారు. మహేందర్ గౌడ్ ఐసి టిసి కౌన్సిలర్ ఐసిటిసి యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. డిఎస్ఆర్ సి కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డి ఎస్ టీఐ లక్షణాల గురించి వివరించారు. ఎస్ఎస్ కె మేనేజర్ మరియమ్మ మాట్లాడుతూ ఎస్ ఎస్ కె యొక్క సర్వీసెస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగన్న, డాక్టర్ శరత్ చంద్ర, మెడికల్ ఆఫీసర్, పరంకిషన్ సి హెచ్ ఓ, కిష్టమ్మా సూపెర్వైసోర్, మహేందర్ గౌడ్ ఐ సి టి సి కౌన్సిలర్, గోవర్ధన్ రెడ్డి డి ఎస్ ఆర్ సి, పి నోవహు, ఎస్ ఎస్ కే, మరియమ్మ, స్టాఫ్, ఆశ వర్కర్స్, ప్రజలు తదితరులు పాల్గున్నారు.

## అక్రమంగా పట్టా చేసిన హన్వాడ రెవెన్యూ అధికారులపై చర్య తీసుకోవాలి

### - వడ్డే చెన్నయ్యకు న్యాయం చేయకపోతే ఆందోళన తీవ్రం - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు



**పాలమూరు సూర్య న్యూస్:** హన్వాడ మండలం యారోనిపల్లి గ్రామ నిరుపేద వడ్డే చిన్నయ్య భూమి కోర్టు కేసు నడుస్తుండగా అక్రమంగా పట్టా చేసినా రెవెన్యూ అధికారులపై చట్టరిత చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. వడ్డే చెన్నయ్య భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం హన్వాడ తాసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమి ఆర్డిఓ ఆఫీస్, కోర్టులో కేసు నడుస్తుండగా, అక్రమంగా పట్టా చేసి, మార్పిడి చేయడం దుర్మార్గమనాన్రు. యారోని పల్లి గ్రామంలో 89 సర్వే నెంబరులో ఉన్న నాలుగు ఎకరాల భూమి, కుమారులు లక్ష్మయ్య,ఎల్లప్ప, చిన్నయ్యలకు సమానంగా రావాలని, రెవెన్యూ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడి లక్ష్మయ్య ఎల్లప్పల పేరు మీద అక్రమంగా పట్టా చేశారని తెలిపారు. తప్పుడు కాగితాలు సృష్టించి, ఎమ్మార్వో ను పక్కదారి పట్టించి అవినీతి అక్రమాలకు పాల్పడి లక్ష్మయ్య ఎల్లప్ప పేరు మీద పట్టా చేశారని, అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాధితుడు చిన్నయ్య, భార్య మైబమ్మ, కొడుకు వెంకట రాములు, కోడలు నవీన, సిపిఎం పార్టీ మండల నాయకులు ఏం రాములు, టంకర రాములు, యారోనిపల్లి గ్రామ కార్యదర్శి రేఖమయ్య పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
9 జనవరి 2026

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే జిఎంఆర్





**చిన్నచింతకుంట సూర్యన్యూస్ :** క్రీడలతోనే మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని నెల్లికొండి గ్రామంలో గ్రామ పెద్దలు యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించి కొంతసేపు సరదాగా బ్యాటింగ్ చేశారు అనంతరం క్రీడాకారులకు క్రికెట్ కిట్ ను అంద చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుడ్యాన్ని దానిపెంపొందించేందుకు దోహదపడతాయన్నారు క్రీడలు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. అనంతరం సీతారాంపేట గ్రామానికి చెందిన యువకులకు క్రికెట్ కిట్ ను ఎమ్మెల్యే అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ సుకన్య మాజీ సర్పంచ్ వెంకటేష్ మండల కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** నేడు కల్వకుర్తి పట్టణంలోని వివిధ వార్డులలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేయడం జరిగిందని కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, విజయ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. ఉదయం 10 గంటలకు కళ్యాణ్ నగర్ రెండో వార్డులో 50 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, 10:30 కు ఆరో వార్డు సిలార్ పల్లిలో 33 బై 11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన, 11 గంటలకు తిమ్మరాశి పల్లి లో 33/11 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన, 11 గంటల 30 నిమిషాలకు బలరాం నగర్ కాలనీలో రెండు కోట్ల 50 లక్షలతో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, 12 గంటలకు పాలమూరు చౌరస్తా నుండి శివాజీ చౌక్ వరకు 2 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన, 12 గంటల 30 నిమిషాలకు శివాజీ చౌక్ వద్ద నాలుగు కోట్ల 56 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన, మూడు గంటలకు క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్, కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

## బేడ బుడగ జంగాల సంక్షమానికి కృషి చేస్తాలి
## - దేవరకద్ర నియోజకవర్గ అధ్యక్షులు జంగం రవి



**చిన్నచింతకుంట, సూర్య న్యూస్ :** బేడ బుడగ జంగాల సంక్షమానికై అన్ని విధాల కృషి చేస్తానని బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు జంగం రవి అన్నారు. గురువారం శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం ప్రాంగణంలో నూతన కమిటీ సభ్యులతో మొదటి సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి మద్దతుగా నిలిచి ఈ ప్రభుత్వంలో నిరుపేదలైన బుడగ జంగాలలో అర్హులైన సంక్షమ ఫలాలు అందించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని బుడగ జంగాలు కలిసికట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలబడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిరువాటి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి రాచూరి చంద్రమౌళి, నాయకులు రాచూరి శ్రీను, వెంకటేష్, పరశురాం, మహేందర్, కురుమన్న ,బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే.మేఘా రెడ్డి జన్మదిన వేడుకలు

- కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ
- నిరుపేదలకు దుప్పట్లు పంపిణి
- క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల రక్తదానం
- ఆలయంలో మేఘా రెడ్డి కుటుంబ సభ్యులతో పూజలు










**సూర్య, వనపర్తి ప్రతినిధి :**జనహృదయ నేత.. వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం సకల జనులు పండుగలా జరుపుకున్నారు. కేకులు కట్ చేసి, పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. నిరుపేదలకు అన్నదానం, అనాథలకు దుప్పట్లు, పండ్లు, నోట్ బుక్స్ వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదానం చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి,తమ నేత నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకున్నారు.పుట్టినరోజు సందర్భంగా వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలంలోని గట్టుకాడిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మేఘా రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితుల ఆశీర్వచనాలతో భక్తిశ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమం చేశారు. బిక్షటన చేస్తున్న అనాథలకు దుప్పట్లు పంపిణీ చేసిన మాజి కౌన్సిలర్.పద్మ-పరుశురాం : వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి జన్మదినం సందర్భంగా.. తమ జననేతకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలంటూ ఉదయం శ్రీశైలంలో శ్రీ మల్లి కార్జున స్వామికి 4వ వార్డు మాజి కౌన్సిలర్.పద్మ-పరుశురాం ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద చలికి బిక్షటన చేస్తున్న అనాథలకు దుప్పట్లు పంపిణి చేశారు.

# కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



**పెద్దకొత్తపల్లి/కొల్లాపూర్. సూర్యన్యూస్:** తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ దివ్యశ్రీ రంజిత్‌తో పాటు వార్డు సభ్యులు, పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. కేటీఆర్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షమ పథకాలకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణే ఈ చేరికలకు నిదర్శనమని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేసేలా కొత్తగా చేరిన నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, రంగినేని అభిలాష్ రావు, అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి, ఆంజనేయ గౌడ్, ఇంతియాజ్ అలీ, కురువ విజయ్, పెద్దకొత్తపల్లి భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు వేనేపల్లి గణేష్ రావు హాజరయ్యారు.కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వరుసగా నాయకులు చేరుతుండటంతో కొల్లాపూర్ నియోజకవర్గంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ బలోపేతానికి ఈ చేరికలు దోహదపడతాయని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ఏసీబీకి చిక్కిన సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ జగన్మోహన్

- ఓ మిల్లు సీఎంఆర్ అనుమతికి రూ.1లక్ష 75 వేలు లంచం డిమాండ్
- ఏసీబీ డిఎస్పీ బాలకృష్ణ



**సూర్య, వనపర్తిప్రతినిధి:** రెండునెలలనే వనపర్తి జిల్లాలో మరో ప్రభుత్వ అధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడడం సంచలనంగా మారింది. గురువారం రాత్రి వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల భవనాల సముదాయలోని పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ సీ.హెచ్. బాలకృష్ణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఒక మిల్లు ఓనర్ కు సీఎంఆర్ రైస్ కేటాయింపు చేయడం కోసం వనపర్తి సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ కుంభ జగన్మోహన్ రూ. 1,75,000 డిమాండ్ చేశారు. అందులో భాగంగా రూ. 50,000 రూపాయలు సదరు మిల్లు యజమానితో జిల్లా మేనేజర్ జగన్మోహన్ తీసుకొంటుండ అబశ్రీశ్రీగా,ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.ఈ సందర్భంగా డీఎస్పీ సిహెచ్ బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ విచారణ అనంతరం నాంపల్లి ఏసీబీ కోర్టులో అధికారిని హాజరుపరుస్తామని తెలిపారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే తమకు టోల్ ఫ్రీ నెంబర్ 1064,లేదా సోషల్ మీడియా ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన భాదితులకు వివరాలు గొప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757